# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Twentieth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

---

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 4th September, 1972.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair)

## CONDOLENCE MOTION

*re*: DEMISE OF SRI J. V. NARSINGA RAO, M.L.A.

Mr. Deputy Speaker:—I have to announce with a great sense of sorrow the sad demise of Sri J. V. Narsinga Rao, a sitting Member of the House and a former Deputy Chief Minister. I request the hon. Chief Minister to move the Condolence Resolution.

The Chief Minister (Sri P. V. Narasimha Rao):—I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri J. V. Narsinga Rao, a member of the Andhra Pradesh Legislative Assembly and a former Deputy Chief Minister of the State and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, వారం రోజుల నుండి జె. వి. నరసింగరావు మృత్యువుతో యుద్ధం చేస్తూ ఉన్నారని మనందరికీ తెలుసు. నిజంగా ఇంకా మరికొన్ని రోజులు యిట్లాగే లాగితే ఒకవేళ ప్రాణాపాయం కూడా లేకుండాపోతుందేమోనని చాలమందిమి ఆశించాము. ఇదివరకు ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. డాక్టరులంతా ఇంక లాభం లేదని చెప్పి వదిలినవారు కూడా ఆయుష్మంతులు. దైవబలం అనేది మనుషులను మృత్యువు నుంచి తప్పించడం, మృత్యువు తొలగిపోవడం అనేకమార్లు చూస్తున్నాము. ఈ సందర్భంలో యిదే జరుగుతుందని చాలామంది ఆశించారు. కానీ గత రాత్రి 11.00 గంటలకు ఆయన పరమపదించారు. జె. వి. నరసింగరావు పూర్వం హైదరాబాదు సంస్థానంలో రాజకీయాలలో ఒక ప్రముఖమైన పాత్ర వహించిన వ్యక్తి. ఆదిలాబాదు, కరీంనగరం—రెండు జిల్లాలకు కూడా ఆయన ఒక విధంగా ఉమ్మడి నాయకుడుగా, ఉమ్మడి ప్రతినిధిగా

ఉంది ఉభయ జిల్లాల ప్రయోజనాలను గురించి ఉభయ జిల్లాల పరిస్థితులను గురించి ఎప్పటికప్పుడు ఎంతో శ్రద్ధ వహిస్తూ, అటు రాజకీయవాతావరణంలో కానీ యితర పరిస్థితులలో కానీ ప్రముఖపాత్ర వహిస్తూ ఆయన ఎనలేని సేవ చేశారు. నిజాం రాష్ట్రం — ఆంధ్ర మహాసభ కాలం నుంచీ కూడా ఆయన రాజకీయ రంగంలో ఉన్నారు. వారు న్యాయవాది వృత్తిలో చాలా బాగా నిర్వహించారు. బారిస్టర్ అన్నారెడ్డి గారి దగ్గర జూనియర్‌గా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి హైదరాబాదు రాష్ట్రంలోని ప్రముఖ న్యాయవాదులలో ఒకరుగా కూడా లెక్కింపబడ్డారు. హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు నాయకులలో ఒకరుగా వారు గుర్తింపు పొంది బాగా నాయకత్వం వహించి, హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఆయన అధ్యక్షులుగా వున్న కాలంలోనే విశాలాంధ్ర రాష్ట్రం అవతరించింది. తరువాత ఆయన మంత్రిగా ఉన్నారు. 19[illegible]లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. కానీ అన్నిటి కంటే ముఖ్యమైన విషయమేమంటే — తెలుగు ప్రజల సమైక్యత కోసం అహర్నిశలు పాటుపడినవారిలో ఆయనకు ప్రముఖస్థానం ఉంటుందనే విషయంలో ఏలాంటి సందేహం కూడ లేదు. ఆ సమస్యపైన ఎన్నో ఒత్తిడులు వచ్చాయి. ఆయనకు యిదివరలో చాలా సన్నిహిత సహచరులుగా ఉన్నవారు కూడా ఆయన దృక్పథాన్ని మార్చడానికి ఎంతో ప్రయత్నం చేశారు. కానీ తెలుగు ప్రజలు చీలడానికి వీలులేదనే సంకల్పంతో ఆయన దృఢంగా నిలిచి దానికోసం ఎన్నయినా అగచాట్లుపడి వ్యక్తిగతంగా అవమానాలకోర్చి బాధలుపడి, దానిని నిలబెట్టుకోవాలనే ఒక సంకల్పమునుంచి ఏమాత్రం కూడా జారిపోకుండా నిలిచారు. అందుకని తెలుగు ప్రజానీకం యీ ఒక్క విషయం మీదనైనా ఆయనను సదా స్మరిస్తూ ఉండవలసి వుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఆనాటి పరిస్థితులలో జారిపోవడం అంత కష్టం కాదు. ఒత్తిడులకు లొంగడం కూడా అంత కష్టం కాదు కానీ ఆయన ఆ మాట ఎవ్వరికైనా ఎంతో క్రుద్ధులైపోయేవారు ఎంతో ఉద్రిక్తులైపోయేవారు. అందుకని ఆయన హృదయంలో యీ భాషారాష్ట్రం యిలాగే ఉండాలనే ఉత్కటమైన ఇచ్ఛ ఉందనే తెలుస్తుంది దానికి ఆయన ప్రతీకగా నిలిచారని మనవి చేస్తున్నాను. లక్సెట్టిపేట నియోజకవర్గం నుంచి — ఆదిలాబాదు జిల్లా నుంచి ఆయన ఎన్నికైనారు. మంచి భద్ర కుటుంబంలో జన్మించినవారు, బాగా బ్రతికినవారు, అన్ని పదవులూ — ఉన్నత పదవులు అలంకరించినవారు. ఆయన అన్ని విధాలా మంచి అనుభవంతో పోయారని అనడంలో సందేహం లేదు. కానీ వారికి 58 సంవత్సరాలు — ఇది ఒక వయస్సా? 58 వ సంవత్సరంలో ఆయన ఎంత ఆరోగ్యవంతులుగా ఉన్నారంటే — ఎవరైనా హైదరాబాదులో ఉదయం హుసేన్‌సాగర్ గట్టుమీదకు వెళ్లి చూస్తే ఖచ్చితంగా అక్కడ జె. వి. నరసింగరావుగారు వాక్ చేస్తూ కనబడకుండా పోయే సమస్య లేదు. ఆయన హైదరాబాదులో ఉన్నారంటే ప్రొద్దున్నే ఆయనతో భేటీ జరగవలసిందే. ఆయన ఆరోగ్యం ఏలా ఉండేదంటే — ఆయన సార్వజనిక రంగంలో ఇంతకాలం ఉంటూ వచ్చారు కానీ ఆయన జబ్బు పడ్డారని కానీ, ఆస్పత్రికి వెళ్లారని కానీ, రుగ్మతతో బాధ పడుతున్నారని కానీ ఎన్నడూ నేను వినలేదు, నాకు తెలియదు. దురదృష్టవశాత్తు రాకరాక మెదడుకే వచ్చింది డాక్టర్లుకు దాని మూలం ఏమిటో తెలియలేదు. మెదడులో అయినా ఏదైనా బలహీనత ఉందా, రుగ్మత ఉందా అంటే

అది కూడా లేదు. వారు ఏకటంగా ప్రతి సమావేశాలలో పాల్గొంటూ ఉన్నారు. కాంగ్రెసు పార్టీ సమావేశాలలో చాలా చురుకుగా పాల్గొంటూ ఉన్నారు. పి. సి. సి. సమావేశంలో పాల్గొంటూ ఉన్నారు. మొన్న కాంగ్రెసు పార్టీ సభ్యులంతా మాకు అధికంగా వున్న శాసనమతాలను ఉపయోగించి మేమే పంచుకొనగా యున్నాము, సీలింగు మేమే ఎన్నుకొని చేసుకొని మొదటనే యున్నాము అలా ఆ నిర్ణయం చేసినప్పుడు జె. వి. నరసింగరావుగారు అందులో ప్రముఖపాత్ర వహించారని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. కాని భగవంతుడు దానిని చూసేటందుకు అవకాశం ఆయనకు యివ్వలేదు. అంతలోనే వెళ్ళిపోయారు. ఏ విషయంలోనైనా కాని ఎంతో తొందరగా రియాక్టు అయ్యే మనిషి. ఏ పరిస్థితులలోనైనా తన రియాక్షను ప్రతిక్రియను ఆపుకోకుండా, దాచుకోకుండా స్పష్టంగా చెప్పటానికి భయపడని మనిషి. దాపరికం లేని మనిషి. హృదయంలో మాలిన్యం లేని మనిషి. ఆయనలో వున్న యీ గుణగణాలవల్ల అప్పుడప్పుడు ఆయన ఇబ్బందులలోపడుతూ వుండేవారు. కాని ఏమైనా లోనా బయటా భిన్నంగా వర్తించే ప్రవృత్తి — ప్రవృత్తి ఆయనది కాదు. ఆయన ప్రవృత్తి అది. ఆయన చాలా భోళా మనిషి. కోపము అంటే కొంచెముగ అనే స్వభావం ఉండేది. ఎప్పుడూ లోపల ఒకటి బయట ఒకటి అనేది లేకుండా చాలా నిజాయితీతో చెప్పేటప్పుడు మరచిపోయే క్షణికంగా వాగ్యుద్ధములో వచ్చినా రెండు నిముషములలో మరచిపోయే స్వభావసిద్ధమైన స్నేహప్రవృత్తి అవలంబించేవారు. అలాంటి స్నేహపాత్రుడు మంచి స్వభావం కలవారు ప్రజలకు ఎనలేని సేవ చేసినవారు మన రాష్ట్రానికి చెందిన అగ్రనాయకులలో ఎంతోకాలంనుంచి సేవచేస్తున్న వారిలో ఒకరైన శ్రీ జె. వి. నరసింగరావుగారు అకాల మరణానికి పాలుపడటం, యింకా ఎంతో కాలం ఆయన సేవ చేయవలసి ఉండగా దేశానికి రాష్ట్రానికి ప్రజలకు ఆయన దూరం అవడం ఎంతో దుఃఖకరమైన విషయమని నేను భావిస్తున్నాను. వ్యక్తిగతంగా చెప్పాలంటే నాకు ఉన్న అతి సన్నిహితులలో ఒకరని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. ఆయన బాల్యంనుంచి నా బాల్యంనుంచి మేము ఏవో ఒకవిధముగా ఒకరితో ఒకరు కలుసుకుంటూ సంబంధం కలుపుకొంటూ వచ్చినాము. నా గ్రామానికి ఆయన అత్తగారి గ్రామానికి మధ్యదూరం రెండు మైళ్లు మాత్రమే. అందుకనే ఆయన కరీంనగర్ జిల్లాకు అల్లుడుఅని మేము అంటూ వుండేవారము. ఉభయ జిల్లాలకు ఆయన ప్రతినిధి అనేదానికి యిది ఒక కారణం. అనేక రంగాలలో అనేక సందర్భాలలో మా జీవిత స్నేహ బంధాలు చాలావరకు పెనవేసుకుంటూ వచ్చినవి. మధ్య మధ్య రాజకీయాలలో అనేక పరిస్థితులు ఉద్భవించినప్పుడు రాజకీయ సంబంధాలలో రాజకీయ వ్యత్యాసాలు వచ్చినప్పుడు వ్యక్తిగత సంబంధంలో ఏమీ వ్యత్యాసంలేకుండా ఆయన ప్రవర్తించినారు. నేనుకూడా ప్రవర్తించేవాడిని. నాకు యిది పర్సనల్ లాస్ అని భావిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబానికి ఆ కుటుంబంలో ప్రతి వ్యక్తికి నాకు ఎంతో స్నేహం, వారి బావమరుదులుగాని ఆయన మామగారుగాని వారంతా దాదాపు మాతో ఒక కుటుంబంలో చేసినటువంటివారిలాగ ప్రవర్తించినటువంటివారుగాని వేరుగా ఎన్నడూ భావించలేదు. నేను భావించలేదు. ఒక కుటుంబ సభ్యుడుగా ఆయన చనిపోయినప్పుడు ఆ సందర్భంలో యితర కుటుంబ సభ్యులకు ఎంత దుఃఖం ఉంటుందో అంత దుఃఖం ఉందని మనవిచేస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులలో

ఏ మాటలలో నా సానుభూతి తెలపాలో నాకు తెలియకుండా ఉంది. ఆ కుటుంబ సభ్యులలో నేను ఒకడను అనుకొంటున్నాను. ఎంతో దుఃఖభారంతో ఎంతో విచారంతో నేను ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి): అధ్యక్షా, కొద్ది రోజుల క్రితం మన శాసనసభలో మన తోటి శాసనసభ్యులు యిద్దరు కీర్తిశేషులు కావడం విచారకరం. దురదృష్టవశాత్తు ఇలా జరగడం విచారకరం. శ్రీ జె. వి. నరసింగరావుగారు తెలంగాణా రాజకీయ రంగంలో ప్రముఖమైన పాత్ర వహిస్తూ ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా ఆంధ్రదేశం మొత్తానికి పరిచితులై ఆంధ్రదేశ రాజకీయ రంగంలో ప్రముఖంగా తెలిసినవారు అయినారు. నేను వారు యిదివరకు మంత్రిగా ఉన్నప్పుడు శాసనసభలో ఉండే అవకాశం నాకు లేదు. నేను వచ్చినప్పుడు వారు శాసనసభలో లేరు. యిదివరకు ఈసారి శ్రీ జె. వి. నరసింగరావుగారిని చూస్తూ కూడా పెద్ద అదంబులలో ఒక ప్రముఖమైన పాత్రగా కనిపించినటువంటి పరిస్థితులు కూడా కనిపించలేదు ఎందుచేతనో. మొత్తంమీద అప్పుడప్పుడు కలుసుకున్నప్పుడుమాత్రం వ్యక్తిగతంగా చాలా సహృదయులుగా ఉన్నట్లు తెలిసేది. వ్యక్తిగతంగా పరిచయం లేదు కాబట్టి తెలియదు. కాని ఆయన గురించి వింటున్న విషయాలలో ఒక విషయం మాత్రం అందరికి చాలా సంతోషించదగిన విషయం ఉండేది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మన తెలుగుదేశ సమైక్యతకు ప్రమాదం వచ్చిన సందర్భంలో బాధ్యతగల స్థానంలో ఉండి విశాలాంధ్ర సమైక్యత కోసం ప్రయత్నం చేసినవారు. ఆ సమయంలో అనేకమంది అనేక అపవాదులకు తీవ్రమైన ఒత్తిడులకు వ్యక్తిగత దూషణలు జరుగుతున్న సమయంలో నిలబడి, తట్టుకుని, సమైక్య తెలుగుదేశంకోసం ఆ విధంగా నిలబడడం ఆ రోజు చిన్న విషయం కాదు. ఆ సమస్యమీద నిలబడి ప్రజలకు రాష్ట్ర సమైక్యతకోసం నిలబడి ప్రముఖపాత్ర వహించిన వ్యక్తి అకస్మాత్తుగా మరణానికి గురికావడం విచారించదగిన విషయం. వారు ఏదో హాస్పిటలుకు ఏదో చిన్న ఆపరేషను చేయించుకోవాలని పోవడం లో-బ్లడ్ ప్రెషర్ పెట్టి ఆపరేషన్ చేయడం ఆపరేషను పూర్తి అయి క్రమంగా కొంచెం మళ్లా బ్లడ్ ప్రెషర్ స్థాయి తీసుకురావడం చేయుటంలో సెరిబ్రల్ హెమరేజి రావడం సాధారణంగా మామూలకు ఆశ ఉండేది. 10 రోజులు కృత్రిమమైన రెస్పిరేషనుతో ప్రాణాలను కాపాడుతూ వచ్చారు కనుక ఆశగా ఉండేది. ఇవ్వాళ అర్ధరాత్రి వారు మరణించారని తెలవారి రేడియోలో వినడం విచారాన్ని కలిగించింది. ముఖ్యమంత్రిగారు పెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ వారి మరణానికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ వి. రత్నసభాపతి (రాజంపేట):— ఈరోజు తెల్లవారేపాటికి ఈ విచారకరమైన వార్త వినడం సంభవించింది. దాదాపు ఒక వారం రోజులనుంచి శ్రీ జె. వి. నరసింగరావుగారు మృత్యువుతో పోరాటం జరిపి మృత్యువుపాలు ఐనారు. చాలామంది కోలుకుంటారని ఆశించారు. జబ్బు ప్రమాదకరమైనది ఐనప్పటికీకూడా ఇన్నిరోజులు గడవడంవల్ల ఎంతో ఆశ కలిగించింది. కాని ఆ ఆశ నిరాశ ఐపోయింది. శ్రీ జె. వి. నరసింగరావుగారితో నాకు 1956 సంవత్సరంనుంచి పరిచయం వుంది వారు పదవిని

ఆలంకరించినప్పుడు లేక ఏ పదవిలో లేనప్పుడు కూడా వారితో వ్యక్తిగతమైన స్నేహితపు సంబంధం వుండేది. అధికారంలో వున్నప్పుడు మంత్రిగా వున్నప్పుడు చాలా అవకాశాలు వుండేవి. పక్షపాతం జరగడానికి ప్రత్యేకమైన విషయాలు చర్చించడానికి కూడా అవకాశాలు వుండేవి. వ్యక్తిగతమైన విమర్శలు [illegible] రోజులు వున్నాయి. కాని వారి గొప్పతనం ఏమిటంటే విశాలమైన హృదయంతో దాదాపు 10 సంవత్సరాలు వయస్సులో చిన్న వున్నప్పటికీ మా మధ్యకి వారు వచ్చిన తరువాత చిన్నవాడిని కనుక వారెవ్వరూ అయినా [illegible] ఎప్పుడైనా వారి ఆఫీసులోనో కలుసుకొన్నప్పుడు ఏమి జరిగినట్లు కన్పించకుండా ప్రత్యేక పద్ధతిగా మా సంబంధాలు యధావిధిగా వున్నట్లు ఏ విషయంలోనూ కొద్దిమాత్రమైనా క్రోధంగాని కోపంగాని చూపించకుండా మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇచ్చి స్నేహపూర్వకమైన సంబంధాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. నిజంగా వారి వైఖరి జీవితంలో రాజకీయాలల్లో చాలా ప్రశంసనీయమైనది. ఆయనంటే వృద్ధ ఈ రోజు చిన్న వయస్సులోనే, 58 సంవత్సరాలంటే ఈరోజు చూస్తున్నాం, రాజకీయరంగంలో ఎన్నో సంవత్సరాలనుంచి పోరాటం జరిపి వృద్ధులు అయినవారు రాజకీయాలలో వుంటున్నారు. రాజకీయాలు వదిలే పరిస్థితి మన దేశంలో లేదు. వయస్సు ఎంత అయినప్పటికీ కూడా దేశ సేవ అన్నదే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని మన నాయకులు చేస్తున్నటువంటి వ్యవహారం మనకు తెలిసినదే. ఇటువంటి శ్రేణికి చెందిన నరసింగరావుగారు అకాలంగా, సంపూర్ణమైన వయస్సు రాకపూర్వమే, అకస్మాత్తుగా చనిపోవడం చాలా విచారకరమైన విషయం. వారి ఆత్మకు శాంతి కలుగునాక అని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా పార్టీ తరపున సానుభూతి తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (గొల్లాపూర్) :—అధ్యక్షా, కీర్తిశేషులైన జె.వి. నరసింగరావుగారిని గురించి ఎరుగని వారు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో ఎవరూ లేరు. అలాగే ఆంధ్రలో కూడా లేరనే అనుకుంటాను. దాదాపు 22 సంవత్సరాల నుంచి నేను బాగా ఎరుగుదును. అంతేకాక వారి నాయకత్వం క్రింద నేను 15 సంవత్సరాలుగా కార్యకర్తగా పని చేశాను కనుక వారు తమ కార్యకర్తలపై ఎలాంటి అభిమానం ఉంచి వారినిపైకి లేపడానికి ప్రయత్నం చేస్తూండేవారో మాకు బాగా తెలుసు. దానికి వారికి రుణపడి ఉన్నాము. ఎల్లప్పుడు సహజమైన వారి చిరునవ్వుతో తన సహచరులను కాని ప్రజలను కాని ఆకర్షించే వారు ఇందాక ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు, కోపం ఎప్పుడు వచ్చినా మరుక్షణంలో మరిచిపోయే స్వభావం వారికి ఉండేది. రాజకీయ నాయకుడుగా వారు ఎంత కీర్తి ప్రతిష్టలు సంపాదించినారో రాజకీయాలలో ప్రవేశించడానికి ముందుగాను కాని కొంతకాలంకాని న్యాయవాదిగా కూడా ఎంతో కీర్తి గడించారు వారు ఇప్పుడు మనం ఉంటున్న ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి మూల పురుషులలో ఒకరు. మన తెలంగాణా ప్రాంతం నుంచి ఆనాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి చేసుకున్న ఒడంబడికలలో సంతకాలు చేసిన నలుగురిలో వారు ఒకరని మన అందరికి తెలుసు. ఏ ధ్యేయం కొరకు ఐతే వారు ఆనాడు పాటు పడ్డారో, గత కొలది సంవత్సరాలలో ఇక్కడ ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలన్న

సందర్భంలో కూడా దానిని వ్యతిరేకిస్తూ ఏ ఉత్తమమైన భావాలతో మొదట ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడాలి అనుకున్నారో దానికి వారు అంకితమై ఎవరు ఎన్ని చెప్పినా, వత్తిడులు తెచ్చినా, లొంగక ఆంధ్రప్రదేశ్ చిరస్థాయిగా ఇలాగే ఉండాలని సమైక్యవాదిగా ఉన్న సంగతి మనకు తెలుసు. వారు మంత్రిగా ఉపముఖ్యమంత్రిగా మన రాష్ట్రానికి, ప్రత్యేకించి తెలంగాణాకు, ఎనలేని సేవ చేసారు. దురదృష్టవశాత్తు ఒక సంవత్సరంలోనే మన తెలంగాణా ప్రాంతం ఇద్దరు అగ్రశ్రేణి నాయకులను కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడింది. జనవరిలో కీర్తిశేషులు అచ్యుతరెడ్డిగారు వెళ్ళిపోయారు. ఇప్పుడు నరసింగరావుగారు వెళ్ళిపోయారు. తెలంగాణాకు సంభవించిన ఈ నష్టం పూర్తి కావడం చాలా కష్టం. అనుభవశాలురైన ఉభయనాయకులు ఒకే సంవత్సరంలో వెళ్ళిపోయారు ఈ కొరతను మనం తీర్చలేము భగవంతుడు నిజంగా మన మీద కక్ష కట్టి ఇట్లా చేసాడు అనుకోవలసి ఉంటుంది. ఆపుకోని విధంగా అకాల మృత్యువు వాతపడిన అచ్యుతరెడ్డిగారు మరణించడం అంతకంటె నమ్మశక్యం కాని మృత్యువుకు నరసింగరావుగారు పాల్పడ్డారు ఇది దురదృష్టం అనుకోకతప్పదు. భగవంతుని నిర్ణయాన్ని కాదనలేము. ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా గ్రూపు పక్షాన, వ్యక్తిగతంగా నా పక్షాన, హృదయపూర్వకమైన సానుభూతిని వెల్లడిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—అధ్యక్షా మృత్యువుతో దాదాపు పది రోజుల పోరాటంలో అంతిమ విజయం మృత్యువుకే దక్కింది. ప్రతి మానవుని విషయంలోను మృత్యువుదే అంతిమ విజయం అని తెలుసు; కాని వయస్సు పండకముందే, ముదరకముందే, వారి సేవలు ఆంధ్ర ప్రజానీకానికి ఎంతైనా అవసరం ఉండే ఈ రోజులలో అనూహితంగా ఇటువంటి దుర్ఘటన జరిగిందని ప్రతి ఒక్కరికి బాధ కలుగుతోంది. ఆంధ్రజాతిని పెనవేసి ముడివేసిన వ్యక్తి శ్రీ జె. వి. నరసింగరావుగారు, వారు ప్రజాస్వామ్యం కొరకు పీడిత ప్రజల కొరకు న్యాయవాద వృత్తిని త్యజించిన వ్యక్తి. వారు న్యాయవాద వృత్తిలోనే ఉంటె ఎంతో సంపాదించే వారు. కాని రజాకారు ఉద్యమంలో ప్రజల పక్షాన పోరాడాలనే ఉద్దేశంతో గ్రామాలకు వెళ్ళి అక్కడ ఉన్న ప్రజల కష్టాలు స్వయంగా చూచి స్వార్థాన్ని త్యజించి ప్రజల పక్షంగా నిలబడిన వ్యక్తి, ధైర్యశాలి శ్రీ నరసింగరావుగారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా కార్యదర్శిగా మంత్రిగా ఉపముఖ్యమంత్రిగా విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షునిగా పరిపాలనాదక్షుడు అనిపించుకున్న వ్యక్తి నరసింగరావుగారు. విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులుగా ఉన్నప్పుడు దానియొక్క వివరాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని వ్యవహరించిన వ్యక్తి. ఏ శాఖను నిర్వహించినా విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజాసమస్యలను పరిష్కరించిన వ్యక్తి నరసింగరావుగారు. వారి సేవలు ఆంధ్రప్రజలకు ఎంతో అవసరమైన ఈ రోజులలో అకాల మరణానికి వారు గురి కావడం ప్రతి ఒక్కరిని బాధలో, వ్యథలో ముంచిందని మనవి చేస్తున్నాను. వారి మరణానికి గాఢమైన సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తూ, వారి ఆత్మకుశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ నా తరఫున,

సోషలిస్టు డెమాక్రటిక్ ప్రంటు తరఫున వారికి జోహార్లు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

([illegible] శాఖమంత్రి శ్రీ పి. నరసారెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీ జె. వి. నరసింగరావుగారు మా జిల్లాకు చెందినవారు. దాదాపు 20 సంవత్సరాల నుండి వారితో సాన్నిహిత్యం నాకు ఉంది. వారు న్యాయవాద వృత్తిలో ఉన్నప్పుడు కాని రాజకీయాలలో కాని మా అందరిపైన సోదరభావంతో వ్యవహరించేవారు. రాష్ట్రానికి అనేకమైన సేవలు చేసినవారు. రాజకీయ వ్యవహారాలలో ఎప్పుడైనా ఏమైనా అపార్థాలు వచ్చినప్పటికి, పెద్దలు ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు, వారికి ఎంతో కోపం వచ్చినా, ఏ వ్యక్తిపైన వారికి కష్టం కలిగినా, అప్పుడే ముఖంపైన చెప్పివేసి మనస్సులో ఉంచుకునే వారు కాదు. వారు న్యాయవాదిగా కూడా హైదరాబాదు హైకోర్టులో ఒక ప్రముఖమైన పాత్ర వహించినవారు. జస్టిస్ అన్సారీగారు జడ్జి ఐన తరువాత వారి ప్రాక్టీసు బాగా ఎక్కువైనప్పటికి ఆ రోజులలో రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలలో వారు ఎక్కువ జోక్యం కలిగించుకొని కాంగ్రెసుపట్ల రాష్ట్ర ప్రజల పట్ల సేవ గురించి ప్రాక్టీసును విడిచి కాంగ్రెసు కార్యకర్తగా అధ్యక్షులుగా పనిచేసిన వారు. వారు తమ జీవితములో అనేకమైన ఉన్నత పదవులను అలంకరించారు. ఎన్ని పదవులు వచ్చినప్పటికి నిరాడంబరముగా వుండేవారు. ఏ మాత్రము పొగరుబోతుతనము వారి దగ్గర లేదని మనవిచేస్తున్నాను. వారు ఇంత తొందరగా మనలను విడిచిపెడతారని ఎవ్వరూ అనుకోలేదు. వారు ఇ యన్.టి. హాస్పిటల్ కి వెళ్లకముందు డ్రౌట్ పరిస్థితిపై చర్చ చేయడానికి వారిని కలిశాను. వారు మా జిల్లా అంతా పర్యటన చేసి ప్రజలకు వున్న కష్టాలను తీర్పడానికి కృషి చేస్తాము అని అభిప్రాయపడ్డారు. ఇంతి హఠాత్తుగా వారికి సెరిబ్రల్ హెమరేజ్ రావడము ఎవ్వరూ అనుకోలేదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారి పెర్సనల్ హేబిట్స్ వారి ఆరోగ్యాన్ని క్షీణింప చేసేవి కావు. అందుచేత 58 సం.ల వయస్సు వున్నప్పటికి చాల యాక్టివ్ గా వుండి, రాజకీయ రంగములో, అభివృద్ధి కార్యక్రమాలలో బాగా ముందంజ వేస్తూ పనిచేసేవారు. వెల్లూరు నుంచి చాండీ అనే ఎమినెంట్ డాక్టరు వచ్చి ఏమీ ఆశలేదని క్లియర్ గా చెప్పారు. అయినప్పటికి బాగుపడుతుందని ఆశించాము. భగవంతునికి మా అందరి మీద దయ లేకపోయింది. అనేక సేవలు రాష్ట్రానికి చేసినవారు. దాదాపు 50, 60 వేల ఎకరాలతో కూడుకొన్న కడెం ప్రాజక్టు గురించి వారు ఎంతో పాటుపడి కట్టించి వెనుకపడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అనేకమైన సేవలు చేసినవారు. వారి మరణము మా కార్యకర్తలకు తీరని లోటు అని మనవిచేస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, జె. వి. నరసింగరావుగారి గురించి ఎంత చెప్పినప్పటికి అది తక్కువే అనుకొంటాను. ఆయన కాంగ్రెసు ప్రెసిడెంటుగా వున్నప్పుడు నేను మునిసిపల్ కౌన్సిలర్ గా వుంటిని. నేను అపోజిషనులో వున్నా కాని ఏ విషయము పైన అయినప్పటికి కలిసి చర్చించి చేయడము జరుగుతూ వుండేది. బూర్గుల రామకృష్ణరావు గారికి, కొండా వెంకటరంగారెడ్డి గారికి మధ్య

అభిప్రాయభేదాలు వుండటవల్ల ఆయనను తీసుకువచ్చి ప్రెసిడెంటును చేశారు. ఆయన గుణగణాలు ఎంత చెప్పినా తక్కువే. ఆయనకు ఎప్పుడూ కోపము వచ్చేది కాదు. ఎక్కడా వెంటనే ప్రసంగించినా ఆహ్లాదకరంగా మంచి స్వభావము కలవారు. ముఖ్య మంత్రిగా వున్నప్పుడు ఎవరిని ఇబ్బంది పెట్టిన ప్రసంగాలు మేము కూడ ఎప్పుడూ విన లేదు. వారు, మేము ఒకే సంఘంలోను మొదటిగా వుండేవారము. ఇప్పటివరకు వారు ఇక్కడ కూర్చున్నారు. ఈ నాడు మన మధ్యన లేకపోవడము చాల విచార కరమైన విషయము. 1953 లో వారు స్ట్రాంగ్ తెలంగాణిస్టుగా వున్నారు. కొంచెం ఎక్కువగా రెడ్డిగారితో కలిసి వుండినవారు. మేము అలా మార్చాలని పని చేశాము. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారి మంత్రివర్గములో మంత్రిగా వుండి పని చేస్తూ వచ్చారు. 69 లో తెలంగాణా ఉద్యమం వచ్చినపుడు కూడా ఇండిపెండెంటుగా వుండి పని చేశారు. మేము ఆయనను అనరాని మాటలు అన్నాము. రాజీనామా ఇబ్బందులను పెట్టాము. కొంతమంది కొట్టడానికి కూడ సిద్ధమయినారు. ఎన్ని చేసినప్పటికి వారు తన మనస్సును మార్చుకొనలేదు. ఎన్ని అయినా ఓర్చుకొన్నారు. తీసుకొన్న స్టాండ్‌మీద నిలబడినారు. రెండు రోజులు అటువైపు వుండకుండా ఒకటే స్టాండ్‌ని తీసుకొని నిలబడినారు. అది చాల గర్వించ తగిన విషయమని మనవి చేయక తప్పదు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మా నాన్ని మా రిపబ్లికన్‌పార్టీ తరఫున బలపరుస్తూ ఆయన కుటుంబానికి మా సానుభూతిని తెల్పుతూ వారి ఆత్మకు శాంతి కల్గాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారికి స్టేట్‌ఫ్యూనరల్ యివ్వాలని అపీల్ చేస్తున్నాను

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— అధ్యక్షా, ఇంతకుముందు శాసనసభ సమావేశము పూర్తి అయి కాకినాడ వెళ్ళినతోడనే జె. వి. నరసింగరావుగారికి సెరిబ్రల్ హెమరేజ్ వచ్చినట్లు విని విపరీతమైన దుఃఖానికి గురి అయ్యాను. ఇక్కడ వారు ట్రెజరీ బెంచెస్‌లో కూర్చొనేటప్పటికి ఒక సౌమ్యమయిన వ్యక్తిగా నన్ను 67 నుంచి ఆకర్షించిన మంత్రిగారు వారు. ఆయనకు కొన్ని భావాలు వుండవచ్చును. ఏమైనా విమర్శలు చేసినపుడు వాటిని సహృదయముతో తీసుకొని తన బాధ్యతను నిర్వర్తించ డానికి తన సర్వ శక్తిని వినియోగించిన మంత్రులలో ఆయన ఒకరు. సెరిబ్రల్ హెమరేజి చాల అపాయకరమైనది. వారు చనిపోయారనే వార్త విని చాల దుఃఖము కలిగినది. జీవితాన్ని నిలబెట్టుకొనడానికి బ్రహ్మాండమైన కృషిచేసిన వ్యక్తి ఆయన. ఆయన జీవిత చరిత్రను గమనించినపుడు చాల క్లిష్ట దశలను ఎదుర్కొన్నట్లు అర్థ మవుతుంది. మొదట ఆంధ్ర, తెలంగాణా కలవడము విషయములో చాల క్లిష్టదశను ఎదుర్కొన్న వ్యక్తి. దానిని దాటారు. అదేరీతిగా తెలంగాణా విడిపోవాలనే ఒక బ్రహ్మాండమైన అరాచకము ఒయలుదేరినపుడు పదవిలో వుండి చాల క్లిష్ట దశను ఎదు ర్కొన్న వ్యక్తి అని నేను భావిస్తున్నాను. తాను నమ్మిన సమస్యలు పరీక్షకు వచ్చి నపుడు గట్టిగా నిలబడిన రాజకీయ నాయకుడు. సెరిబ్రల్ హెమరేజ్ వచ్చినప్పటికి తన జీవితాన్ని నిలబెట్టుకొనడానికి పోరాడిన వ్యక్తి అని భావిస్తున్నాను. ఒక మిత్రుని కోల్పోయాము. కొత్త సభ్యులు ఒక సౌమ్యమయిన వ్యక్తిని కోల్పోయారు. చాల విపరీతమైన నష్టమును కలుగచేసినది. మరణము జీవితము మీద చాల ట్రిక్స్ ప్లే చేస్తుంది. అది ఒక ట్రిక్. ప్రజలకు సంబంధించిన ఉద్యమాలలో పాల్గొనేటపుడు

ఒక సహచరుని కోల్పోవడము అంటే మామూలుగా మన బంధువులను కోల్పోయినప్పటికంటె ఎక్కువ విచారాన్ని కలుగజేస్తుందని నేను ఒప్పుకోక తప్పదు. అంతేగాకుండా మనము జీవిస్తున్న యీ కాలములో బహుజనము బ్రతకడానికి మార్గము లేకుండా వున్న రోజులలో బాధ్యతలువహించి ప్రజల సౌఖ్యానికి కృషిచేయవలసినటువంటి మిత్రులు మిస్ కావడము బాధాకరమైనటువంటి విషయము. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సానుభూతి తీర్మానముతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను, వారి మరణముపట్ల నా విచారాన్ని ప్రకటిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని మీద్వారా అందజేస్తున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భోనగిరి) :— అధ్యక్షా, జె.వి. నరసింగరావుగారు నేను ఒకే జిల్లాకు చెందినవారము అయితే వారితో సన్నిహితము పరిచయము పోలీసు యాక్షన్ తరువాత కలిగింది. వారు ఒక ఐశ్వర్య కుటుంబములో పుట్టారు, నేను ఒక సామాన్యమైన కుటుంబములో పుట్టాను, వారు వున్నత విద్యపొంది అడ్వకేటు అయినారు, నేను సామాన్య విద్యపొంది అడ్వకేటు అయినాను, మేము యిద్దరము హైదరాబాదులో ప్రాక్టీసు చేస్తూ వుండేవారము. వారు హైకోర్టులో ప్రాక్టీసుచేస్తూ వుండేవారు, సివిల్ సైడ్— నేను క్రిమినల్ కోర్టులో ప్రాక్టీసు చేస్తున్నందువల్ల సిటీలో అధికంగా నా ప్రాక్టీసు వున్నందువల్ల, మేము కలుసుకునే అవకాశాలు తక్కువగా వుండేవి, కాని రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటము సాగించే సందర్భములో— నేను బయటనుండి పోరాటముసాగిస్తూ వుండేవాడిని— లాయర్స్‌ను ఆర్గనైజ్ చేసి, లాయర్స్, వుద్యమములో పాల్గొనడానికి పూనుకొని నాయకత్వం వహించినవారిలో వారు ఒకరుగా అప్పుడు ప్రజారంగములో ముందుకువచ్చారు, పోలీసు యాక్షన్ అయినతరువాత ప్రథమసారి ఎన్నికలు జరిగినప్పుడు ఆదిలాబాదు జిల్లానుండి నా హోం కానిస్టిట్యూయెన్సీ నుండి నేను ఎన్నుకోబడ్డాను. అప్పుడు వారుకూడా రాజకీయరంగములో. ఎన్నికలలో, పనిచేశారు 52 తరువాత వారు అధికంగా కాంగ్రెసులో పాల్గొన్నారు, హైదరాబాదు స్టేటు కాంగ్రెసుకు అధ్యక్షులు అయినతరువాత ఆంధ్రప్రదేశ్ నిర్మాణము అయ్యే సమయంలో రంగారెడ్డిగారి నాయకత్వములో,— బూర్గుల రామకృష్ణారావుగారి నాయకత్వములో పనిచేస్తున్నటువంటి వారంతా— మేము— విశాలాంధ్రకు పోరాటము సాగిస్తున్నప్పుడు, వారు తెలంగాణ వుండాలని పోరాటము సాగించే నాయకులలో ఒకరుగా వ్యవహరించారు, ఆంధ్రప్రదేశ్ నిర్మాణము అయినతరువాత వారు సంజీవరెడ్డిగారిని నాయకులుగా భావించారు, తరువాత బ్రహ్మానందరెడ్డిగారిని నాయకులుగా గుర్తించారు, వారిలో చాలా గొప్ప గుణము. గమనించదగింది ఏమంటే ఒకసారి ఒకరిని నాయకులుగా భావించిన తరువాత వారికి లాయల్‌గా వుండి, ఆ నాయకుడిని ఫాలో అవుతూ వుండేవారు. వారిలో యింకొక గొప్పగుణము ఏమంటే ఎవరైతే వారికి ఫాలోయర్స్‌గా వుంటారో, వారికి హానెస్ట్‌గా సిన్సియర్‌గా తోడ్పడే వారు, యివి రెండు ప్రజాజీవితములో ఆదర్శమైనటువంటి లక్షణాలు అని భావిస్తున్నాను. అవి వారిలో వుండేవి, వారి సేవలు కేవలము మా జిల్లావరకే కాదు, [illegible] ఆంధ్రప్రదేశ్ యావత్తు భారతదేశములో వారి సేవలు [illegible] భారతదేశములో విశిష్టం చేయడానికి [illegible]

భావించాలి, రీజినల్ స్ట్రగుల్ అనడానికి లేదు. ఆ విధంగా నరసింగరావుగారి సేవలు, జిల్లా నుండి నేషనల్ లెవల్‌వరకు కలిగివున్నాయి, అపారమైన ప్రజాసంగముతో వారికి వున్న అనుభవాన్ని వారి గుణగణాలను చాలామంది మిత్రులు చెప్పారు, వారి మరణము తీరనిలోటు అని నిస్సందేహంగా ప్రతివారు చెబుతున్నారు, ముఖ్యంగా యీనాడు డ్రౌట్ కండిషన్స్ సమయములో అనుభవముతో కూడుకున్న వారి సేవలు, వారు ఏ పొజిషన్‌లో వున్నా, వుపయోగపడేవి, అటువంటి సేవలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు లేకుండా పోవడము నిజంగా దుఃఖకరమైన విషయము, వారికి ఆత్మశాంతి కలుగుగాక అని వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సిహెచ్ పరశురామనాయుడు (పార్వతీపురం) —అధ్యక్షా, మిత్రులు కీర్తిశేషులు నరసింగరావుగారు అందరికి తెలుసు, వారి ఔన్నత్యం గుణగణాలు వేరే చెప్పనక్కరలేదు, జె. వి. అనె రెండు అక్షరాలతో ఆంధ్రప్రదేశ్ అంతటా వారు తెలిసిపోయినారు అంటే దానితోనే వారి ఔన్నత్యం ఏమిటో తెలియజేస్తున్నది వారితో బాగా పరిచయము స్నేహంగా వుండే మిత్రులు అన్నివిషయాలు చెప్పారు వారు నాకు తెలుసు, అనేక సందర్భాలలో కలవడం జరిగింది, వారి కార్యదీక్ష అందరం అనుసరించదగినటువంటిది, పట్టుదల గలిగినవారు, ఒక పనిలోవుంటే దానిలోనే నిమగ్నులై పోయేవారు, వారు ఏ పదవిలోవున్నా, డ్యూటీలోవున్నా తమ కర్తవ్యమును బాగా నెరవేర్చే మనిషి. వారు అనేకరంగాలలో పనిచేశారు, వారు చూడనటువంటి చేయనటువంటి రంగం లేదు, మనిషి అయినవాడికి కావలసినవి అన్ని పొందారు. పదవులు పొందారు, గౌరవము పొందారు, మర్యాద పొందారు, కార్యాన్ని నెరవేర్చారు పట్టుదలతో వ్యవహరించగలిగారు, యిటీవల వారు చాలా ఆరోగ్యంగా ఉండేవారు, మొత్తముమీద జీవితముయొక్క పరిణామము, అకస్మాత్తుగా యిటువంటి వ్యక్తులు ఎంతో ఆప్యాయతతో చూడదగినవారు, మనలను విడిచి దుఃఖసాగరములో ముంచి పోతూ వుంటారు, వారి మరణానికి అందరు దుఃఖిస్తున్నారని చెప్పడములో సందేహం లేదు. వారి కుటుంబానికి సభయొక్క సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో నేను పూర్తిగా ఏకీభవిస్తూ నా గ్రూపువారందరం ఏకీభవిస్తూ యీ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :—అధ్యక్షా, కీర్తిశేషులు నరసింగరావుగారి గురించి వినడం తెలుసుకోవడం నేను రాజకీయాలలో ప్రవేశించినప్పటినుంచి [illegible] నప్పటికి, ప్రత్యక్షంగా కొద్దికాలమునుండే సభలో చూడడము జరిగింది, వారికి [illegible] జబ్బు వచ్చిందని తెలియడముతోనే. మా నాయకులు ప్రపంచ కమ్యూనిస్టు నాయకులు స్టాలిన్ జబ్బు గుర్తుకు వచ్చింది, అనుభవజ్ఞులైనటువంటి సోవియట్ డాక్టర్లు [illegible] యీ సెరిబ్రల్ హేమరేజ్ గురించి ఏమిచేయలేకపోతే, యిప్పుడు ఏమిజరుగుతుందో అనే అనుమానము బలంగా వచ్చింది, కొన్ని రోజులు మృత్యువుతో పోరాడి [illegible] లోబడిపోయినారు, రాజకీయాలలో మా సిద్ధాంతాలకు విభిన్న పక్షానికి చెందిన [illegible] అయినప్పటికి చాలా సమర్థులు, నిజాముకాలములో నిజాముకు వ్యతిరేకంగా [illegible] జరిపి, యిటీవల సంబంధించిన పరిణామాలలో తెలుగుజాతిని సమైక్యంగా [illegible]

ప్రముఖపాత్ర వహించినవారిలో ఒకరుగా వుండడము. పంచాయతీలో పదవులను అలంకరించి సమర్థవంతుడుగా కార్యదక్షుడుగా కీర్తి గాంచడము. యివి అన్నీ మరవరానటువంటి విషయాలు. యీ సందర్భములో మా మార్క్సిస్టుపార్టీ పక్షాన జోహార్లు అర్పిస్తూ వారి మరణముపట్ల తీవ్రమైన సంతాపాన్ని తెలియపరుస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను. మొత్తము యీ సభను వారి మరణము ఒక విపరీతమైన దుఃఖసాగరములో ముంచివేసింది. కొంతమంది బహిరంగంగా కంట నీరు పెట్టవచ్చు, కొంతమంది అంతర్గతంగా బాధపడవచ్చు. ఈ విషాద సమయములో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri A. Sriramulu (Eluru) :—Sir. I know Sri J. V. Narasing Rao for the past 10 years. From the year 1969, it was a period of trial and test for the entire State. He withstood all the pressures and resisted several sorts of presures and preserved the integrity of the State and unity of several people. The State has lost a staunch integrationist and an experienced politician.

I fully share the sentiments and feelings expressed by the Chief Minister and on behalf of the Members of my group and myself, I convey our heart-felt condolences to the bereaved family.

శ్రీమతి టి. శాంతాబాయి (గగన్‌మహల్) :—అధ్యక్షా, జె. వి. నరసింగ రావుగారు రాత్రి మరణించినట్లు వార్త వినగానే నాకు ఎలక్ట్రిక్ షాక్ తగినట్లుగా అయింది. మేము 1952 నుంచి కలిసి పనిచేసేవారము. ఆయన చాలా దీక్షతో పనిచేసేవారు. చాలా చురుకైనవారు. వారు ఎప్పుడుపత్రిగా ఉండేవారు. మేము సన్నిహితులుగా దీక్షతో పనిచేశాము. ఇటువంటి మంచి తరుణములో ఆయన పోవడం అంటే చాలా దుఃఖముగా ఉంది. చాలా సన్నిహితమయిన ప్రేమభావంతో ఉండేవారు. ఆయన ఇప్పుడుమనకు దూరమయారు. 13వ తేదీన పార్టీ మీటింగులో నేను సుమిత్ర ఉన్నాము. నేను ఏమి నరసింగరావు ఎప్పుడూ షెర్వాని ఎందుకు వేస్తావు అని అంటె అయన నవ్వినారు. 17వ తేదికి ఇంటికి వెళతామన్నారు. కాని ఆయన ఇప్పుడు తొందరగా పోయినారు అంటె ఒక చేయి పోయినట్లుగా మేము బాధపడుతున్నాము. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలుగచేయాలని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సంతాపతీర్మానాన్ని బలపరుస్తూ వారి భార్యకు కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ జె. వి. నరసింగరావుగారి మంచితనము, ఆయన ప్రేమ మా ఎదురుగా ఉన్నట్లు భావిస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానంలో పాల్గొనడానికి నేను చాలా విచారిస్తున్నాను యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. జె. వి. నరసింగరావుగారు ఇ. యస్. టి. హాస్పటలులో స్పృహ తప్పినవిషయం తెలుసుకుని వారిని చూడగానే బాధకలిగింది. యీ స్నేహితుడు మనకు ఇక దక్కడు అనుకున్నాను. నాకు ఆయనకు చిరకాలస్నేహం ఉంది. మేము ఒకే కులంవారము కాకపోయినా. నేను రెడ్డి వారు వెలమ కులంవారయినా మా స్నేహం చాలా సన్నిహితంగా ఉండేది. వారితో మా కరీంనగరు జిల్లాకు చాలా సంబంధంఉండేది. వారికి మాకు ఎంతో స్నేహం ఆప్యాయత ఉండేది,

జె.వి పి.వి.కె వి. అనే ఎప్పుడూ ఆప్యాయంగా పిలుచుకొనేవారము. బారిష్టరు అన్వారి జె. వి గారి శిష్యులుగా ఉన్నందువలన అన్వారిగారు ప్రాక్టీసుచేసి హైదారాబాదు వచ్చిన తరువాత నాగులపాటి కోదండరామారావుగారి ద్వారా నేను అన్వారి గారివద్ద జూనియర్ వున్నాను. నేను అక్కడ ఉన్నప్పుడు జె. వి. నరసింగరావుగారు కూడా అన్వారిగారి వద్దకు రావడానికి ప్రయత్నించారు. నేను ఉండగా వారికి అక్కడ జూనియరుగా ఉండడానికి వీలు చిక్కలేదు. నేను నా ఆర్థిక పరిస్థితుల వలన జూనియర్‌షిప్‌వదలి ప్రాక్టీసువదలి వేసినాను. అప్పుడు జె వి నరసింగరావుగారికి స్థానం వచ్చింది. అప్పటినుంచి మేము రాజకీయ సంబంధాలవలన, జిల్లాకు ఉన్న సంబంధంవలన మేము ఇద్దరమూ బాగా సన్నిహితంగా ఉండేవారము. జె. వి. నరసింగరావు గారి వ్యక్తిగత జీవితాన్ని గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు, నేను చెప్పనవసరంలేదు. వారు బాగా ఏక్టివ్ హాబీట్స్ ఉన్న వ్యక్తి. పది గంటల తరువాత వారు మెలుకువగా ఉండేవారు కారు. పది గంటలకు కోర్టుకుపోయి అయిదుగంటలకు రావడము ఉండేది వారి రాజకీయాలలో కూడా ఇదే అలవాటు. వారు టూర్సులో లేనప్పుడు ఆఫీసులో ఉంటె పదిన్నరకు ఆఫీసుకు పోయి అయిదుగంటలవరకూ పనిచేసేవారు. ప్రత్యేక తెలంగాణా విషయంలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఆంధ్రరాష్ట్రం అంతా కలసి ఉండడంతప్ప వేరుబాటుమంచిది కాదని చివరికిల్లా ఆ నిర్ణయానికి కట్టుబడిఉన్నారు. అటువంటి నాయకుని మనం కోల్పాయాము. వారు స్పృహ తప్పిన తరువాత ఆయనబావమరిది ఫిజిషియన్ నరసింగరావు జె. వి. గారు ఇక దక్కరన్నారు ముఖ్య మంత్రిగారికి ఇంకా ఆశ ఉండి భగవంతుడు వారిని రక్షించాలని మానవప్రయత్నంగా జె. వి. గారిని మృత్యువునుంచి కాపాడమనే డాక్టర్సును గట్టిగా ప్రయత్నంచేయ మన్నారు. డాక్టర్సు అయిదారు రోజులు గట్టిప్రయత్నం చెశారు. ఆయన మరణం మా కరీంనగరు జిల్లా వారికి చాలాబాధగా ఉంది. వారి ఆత్మకు శాంతికలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా సంతాపం తెలియచేస్తున్నాను.

అటవీశాఖమంత్రి (శ్రీ సాగిసూర్యనారాయణ రాజు) :—అధ్యక్షా, 1956 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లీడర్‌షిప్‌కు వారు కర్నూలుకు యిక్కడి మెంబర్లతో సహా దయచేశారు. అప్పుడు వారిని దర్శించుకునే భాగ్యం నాకు కల్గింది. ఆ రోజు మొదలు యీ రోజు వరకు యే విధమైన తేడా లేకుండా నాకు ఆత్మీయులని మనవిచేస్తున్నాను. ఎప్పుడూ అనారోగ్యం ఎరుగరు 'ఏదైనా తేడా వస్తే యెక్కువ వర్రీ అయ్యేవారు' కాని యెప్పుడైనా యెవరితో అయినా తేడా వస్తే మరల ఐదు నిముషములకే వారితో కలిసి మాట్లాడితే గాని ఉండలేకపోయేవారు. అది చాలా గొప్ప విషయం. నా మీద చాలా అభిమానం ఉండేది. అయితే వారి 92 సంవత్స రములు వయస్సు కల్గిన తండ్రిగారు ఉండగా వారు మరణించడం చాలా ఘోరం. వారు జన్మించిన తర్వాత వారి 80 సంవత్సరముల తల్లిగారు మరణించడం తప్ప యే విధమైన కష్టము యెరుగరట. ఈవేళ వారికి ఏకాదశి మరణం వచ్చినందువల్ల భీష్ముడులాగా ఏకాదశివరకు యిన్ని రోజులు బాధపడుతూ ప్రాణాలతో ఉన్నారేమోనని నా నమ్మకం. వారి ఆత్మకు శాంతి కలుగాలని, వారి కుటుంబానికి సానుభూతి తెలియ జేస్తూ మన ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని యేకీభవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Syed Hasan (Charminar):—Sir, as all great men leave their foot prints on the sands of time, Mr. J. V. Narasing Rao was no doubt one. He was besides being an eminent lawyer, a politician. No doubt he was an active worker in all fields; but he worked more for humanity irrespective of caste and creed All of us who had the privilege of being associated with him would knew in detail as to his humanitarian approach and attitude towards all the persons irrespective of the caste or creed to which they belong. While paying our respects to such persons to their memories, we should also try to pick up from them what they wanted to do and we should try to follow it up. That is the real homage one could pay to such persons who had served for humanity.

On behalf of myself and on behalf of my party, I express my deep sorrow on the demise of Mr. J. V. Narasing Rao I would pray God that his old father be given patience to bear this great loss.

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు):—అధ్యక్షా. శ్రీ జె. వి. నర్సింగరావుగారు కపటములేని మనిషి. ఆయనకు యీ కృత్రిమమైన, చిక్కులలో కూడిన రాజకీయాలు చేతనయ్యేవి కావు. ఆయన అంత అమాయకుని నేను యీ రోజువరకు రాజకీయాలలో చూడలేదు. ఉదాహరణకు ఆయన దగ్గరకు యెవరైనా ఎం. ఎల్. ఎ. లు వెళ్లేది ఉంటే వారిని నా వెంబడి ఉంటావా, లేదా? నా గ్రూపులో ఉంటావా? అని అడిగేవారు. అక్కడకు పోయినవారు అట్లాగే ఉంటాము అనేవారు. ఆయన నమ్మే వారు. శ్రీ జె. వి. గారు యింత అమాయకులు, ఆయనకు కపటము అనేది తెలియదు. ఆయన నేను గత 20 సంవత్సరములనుంచి అసెంబ్లీలో ఉన్నాము. వారు అసెంబ్లీలో లేకపోయినాకూడా యేదో మాదిరిగా మంత్రి అయినారు. 20 సంవత్సరములనుంచి మేము యెన్నడూ అన్యోన్యంగా కలిసి ఉండలేదు—ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కూడాను, ఏ రోజు అయితే ఆయన మంత్రి పదవి వదలిపోయారో అప్పటినుంచి మేము చాలా దగ్గర మిత్రులము అయ్యాము. ఆయన మినిష్టరుగా ఉన్నప్పుడు కూడా ఆయన యింటికి కాని, ఆఫీసుకు కాని వెళ్ళడం జరగలేదు మేమిద్దరము ఒకే జిల్లాకు సంబంధించినవారము అంత దగ్గర స్నేహితులము ఆయన కొద్దిరోజులలోనే ఆయన ఆసుపత్రికి వెళ్ళే పూర్వం —బ్రదర్ నీవు యిల్లు మార్చినావట నీదగ్గరకు వస్తానని చెప్పినారు. మీకు తెలియదు నేనువచ్చి తీసుకుపోతానని చెప్పాను. మీ యిల్లు యెందుకు తెలియదు మీ యింటికి బ్రేక్‌ఫాస్టుకు వస్తాను నీవు రావలసిన పనిలేదని చెప్పినారు. కాని ఆరోజు రాకుండా పోయింది. శ్రీ జె. వి. నర్సింగరావుగారు మా జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, పనులు చేసినారు చాలా మంచి మిత్రులు ఆయన యింత తొందరలో వదలిపోతారని అనుకోలేదు. ఆయన ఒక నెల రోజుల క్రిందట ఈ 5 సంవత్సరములు మంత్రిగా ఉన్నా, ఎం. ఎల్. ఏ.గా ఉన్నా తర్వాత పార్లమెంటుకు పోవాలని ఆయన కోరిక నాతో చెప్పారు. ఆయన కోరికలు నెరవేరకుండా పోయినవి. ఆయన దగ్గరకు యెవరు పోయినా కాని సహాయం చేసే వ్యక్తి. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపుర) :—అధ్యక్షా, శ్రీ జె. వి. నర్సింగ రావుగారితో పరిచయం 1967 నుంచి ఈ శాసనసభలో కల్గింది. అప్పటినుంచి కూడా వారు మంత్రిగా ఉన్నప్పుడు అనేక సార్లు యేదో ఒక విషయంలో యెన్ని వాగ్వివాదములు వచ్చినప్పటికి కూడా ఆ సమయం దాటిన తర్వాత యెంతో సహృదయంతో, చిరునవ్వుతో చక్కగా మాట్లాడి మమ్ములను యెప్పుడూ కూడా ఒక మిత్రునిగా చూచుకుంటూ మాకు కావలసినటువంటి సదుపాయములు చేస్తూవచ్చేవారు. వారు మన రాష్ట్రంలో సమైక్యతా వాదిగా ఈ రాష్ట్రం యొక్క మనుగడ యెట్టి పరిస్థితులలో భిన్నం కాకుండా వ్యక్తిగతంగా తనపైన యెన్ని దురాచారాలు, దురాక్రమణలు జరగడానికి ప్రయత్నం చేసినప్పటికి యీశ్వరీబాయిగారు చెప్పినట్లుగా ఆయన పైన వ్యక్తిగతంగా దూషించడానికి ప్రయత్నించినప్పటికి తాను నమ్మినటువంటి సత్యాన్ని విడనాడకుండా ఆఖరికి విజయాన్ని సంపాదించి యావత్ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక ముఖ్య నాయకుడుగా ఆయన పేరు పొందారు. సుమారు ఒక నెల రోజుల క్రిందట బ్రహ్మానంద రెడ్డిగారికి ఫైనాన్స్ ప్రైమ్‌మన్ అయిన సందర్భంలో వారు గౌరవార్థం అనేకమంది స్నేహితులను పిలిచి విందు యిచ్చి స్వయంగా మా అందరి దగ్గరకువచ్చి మాకు కావలసిన పదార్థాలు తినిపించి యెంతో సంతోషంగా, ఆనందంగా మా అందరినీ కూడా కలిసి కలుసుకోవడం జరిగింది. బహుశః ఆ విధంగా ఆఖరిసారిగా ఆయన మిత్రబృందాన్ని కలుసుకోడానికి భగవంతుడు ఆ ఏర్పాటు చేశాడేమో అని అనిపిస్తుంది. వారిని సజీవంగా రెండు రోజులక్రితమే యి. ఎన్. టి, హాస్పటల్‌లో చూసినప్పుడు మనస్సు ఎంతో ఖేదం పొంది ఇక ఈ మిత్రుడు మనకు దక్కుతాడా అనే అపనమ్మకం కూడా కలిగింది. సభానాయకుడు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ పరమేశ్వరుడు వారి పవిత్ర ఆత్మకు శాశ్వత ప్రశాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (మెడ్‌చల్) :—అధ్యక్షా, ఇన్ని రోజులు అవస్థ పడి రాత్రి పోవడం మనందరికు ఎంతో దుఃఖకరమైన విషయం. వారు చేసిన సేవ అపారమైనది. నిజంగా దేశం గురించి మన రాష్ట్రం గురించి వారు ఎన్నో కష్టాలు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రావడానికి ముఖ్య కారకులు వారే అని చెప్పక తప్పదు. మొదలు మేమంతా వ్యతిరేకులము. వారు వారి ఉద్దేశాన్ని ప్రకటించడానికి ఎన్నో కష్టాలు పడి మొదట కల్వల సూర్యనారాయణగారి ఇంటిలో, శ్రీ కాశేశ్వరరావు గారిని పిలిచి ఒక మీటింగు పెట్టారు. అప్పుడు నేనూ శాంతాబాయి లేచి చాల అల్లరిచేశాము. కాశేశ్వర రావుగారు మీరు ఇద్దరూ ఊరుకుంటే బాగుంటుంది మేము మీతో మాట్లాడాలి అని మమ్మలిని నిమ్మళము చేశారు. తరువాత జె, వి. గారు వి. బి. రాజుగారు పెద్దలు రంగారెడ్డిగారు—సరే ఆ కథ అంతా జరిగింది అనుకోండి. తరువాత వారు ప్రెసిడెంటు కావడం ఆంధ్రప్రదేశ్ ఏర్పడడం మంత్రి కావడం ఉప ముఖ్యమంత్రిగారు కావడం ఇవన్నీ జరిగాయి. మొత్తానికి వారు నిర్మల హృదయులు ఇప్పుడే రాజమల్లుగారు అన్నట్లు వారు అన్ని మాటలు నమ్మేవారు ఏ కపటము ఉన్నదని తెలుసుకో కుండానే ఎంతో నిర్మలంగా, ప్రేమగా భక్తిగా మాట్లాడేవారు నేను ఎమ్. ఎల్. ఎ ను అయిన తరువాత వారు విద్యుచ్ఛక్తి మంత్రి అయ్యారు. నా కాన్సిటిట్యూయన్సీ

సర్వేఖాస్ ఏరియాలో ఏ వసతులూలేవని సంజీవరెడ్డిగారితో పోరాడి వారితో చెప్పించి నేను స్వయంగా వెళ్ళితే వారు మంత్రిగా ఉండి దిగిపోయేప్పటికి నాకు 84 ఊళ్లకు ఎలక్ట్రిసిటీ ఇచ్చారు, రావపలి అనే గ్రామంలో రంగారెడ్డిగారు ఒక శంకుస్థాపన గురించి వచ్చారు. వారు వారి స్పీచ్‌లో నేను ఇంత పెద్ద మంత్రిని నా గ్రామానికి ఇంకా లైటు రాలేదు ఎమ్.ఎల్.ఏ సుమిత్ర ఇన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ వచ్చినదని వారు నవ్వుకుంటూ అన్నారు. అప్పుడు ఇది దెయ్యం సార్ పట్టుకుంటే వదలదు, ఆ భయంచేత నేను ఇచ్చాను. అని వీరు అన్నారు. ఎప్పుడూకూడా నన్ను శాంతాబాయిని సైతానులు ఎందుకు వచ్చారు చెప్పండి? ఏదో ఉండే వచ్చారు అనే వారు. నేను ఎప్పుడూ వారికి పాన్ ఇచ్చే దానిని. ఎక్కడ కూర్చున్నా వంగి నమస్తే చేసే వారు. ఏందిరయ్యా నీవు ఇట్లా చేస్తావంటే అది మన హైదరాబాదు పద్ధతి కదా సుమిత్రా నువ్వు పాన్ ఇస్తే నేను నమస్తే చేయాలి అనేవారు. ఇంకా మూడు రోజులకు జబ్బు పడతారు అనగా కొండా లక్ష్మణగారు వారూ ఒక చోట కూర్చున్నారు. నేను రెండు పాన్‌లు కట్టుక తీసుకు పోయినాను. దెయ్యాం ఎందుకు కనబడడంలేదు ఎసెంబ్లీలో అన్నారు. లేదయ్యా నేను వస్తూనే ఉన్నాను కదా మీరే కనబడడంలేదు అన్నాను. ముందుగాల కొండా లక్ష్మణగారికి ఆకు ఇస్తే చూసినావా నన్ను మరచిపోయినావు. మీ అన్నకే ఇస్తున్నావు అన్నారు. లేదయ్యా నీకు కూడా తెచ్చినాను నిన్ను ఎట్లా మరచిపోతాను అన్నాను. ఆ పాన్ తీసుకొని నోటిలో పెట్టుకున్నారు. ఇంతలో శాంతాబాయి వచ్చింది. రాంగానే ఏమి శాంతా నన్ను భోజనానికి పిలవవా అంటే 17వ తారీకు నిశ్చయం చేశారు. అప్పుడు మనం అంతా మాట్లాడుకుందాము అన్నారు. మూడవరోజు సడెన్‌గా ఈ వార్త వినంగానే నేను దవాఖానాకు వెళ్లినాను. ఆ స్థితిలో చూస్తే చాల దుఃఖం కలిగింది. అమ్మగారిని చూశాము ఆమె చాల దుఃఖపడ్డది. ఆమెకు అసలు జీవితంలోనే దుఃఖము తెలవదు. భగవంతుడు ఇప్పుడు ఆమెకు దుఃఖము కలుగచేశాడు. ఆమె నెత్తికి కుంకుమ లేదు. అమ్మా ఈ పరిస్థితిలో కుంకుమ లేకుండా బాగుండదు అని నేను కుంకుమ తెప్పించిపెట్టాను. సుమిత్రా నువ్వు ఎప్పుడూ దేవుడిని నమ్మిన దానవు కదా నా కుంకుమ ఉంచమని ఆ దేవికి మొక్కు అన్నది. అప్పుడు నాకు చాల దుఃఖము కలిగింది. శాంతాబాయి ముత్తయిదు కాబట్టి నెత్తికి కుంకుమ పెట్టింది. ఆమె చేతినుంచి గాజు తీసి ముడుపు కట్టాను. ఆమె కుంకుమ ఉన్నట్లయితే నేను తిరుపతి పోయి స్వయంగా నా ఖర్చుతో కుంకుమార్చన చేయిస్తాను అన్నాను. ఆయన మహాశయుడు. నిజంగా సహృదయుడు. ఎప్పుడూ ఏ స్త్రీ ఆయన వద్దకు వెళ్లినా సోదరిభావంగా చూసి ఎంతో ప్రేమగా మాట్లాడి అది ఏదో విని ఎంతో అభిమానంగా పంపేవారు. తెలంగాణా మూమెంటప్పుడు నేను 20 మంది స్త్రీలను తీసుకొని ధర్నాకు వారి ఇంటికి వెళ్లినాను. చెపరాసీ వెళ్లి సుమిత్ర వచ్చిందని చెబితే సరే లోపలికి రమ్మను అని తను స్వయంగా గేటు దగ్గరకు వచ్చి లోపలికి తీసుకువెళ్లి చాప వేయించి ఇదిగో నీ మరదలు వచ్చింది చూడు అని అమ్మగారిని పిలిచి నన్ను కూర్చోబెట్టి చాలా ఓదార్చారు. సుమిత్రా నీకు తెలుసు మన రాష్ట్రం విడిపోతే చాల కష్టం అవుతుంది అని చెప్పి గంటసేపు [illegible] ఎంతో ఆదరముగా మాట్లాడారు. పోలీసు వేన్ వస్తే వేన్ అవసరము లేదు. నా మనుషులు

నన్ను ఏమి చేస్తారు బొమ్మని వేస్ను మరిచేసి ఎంతో సేపు కూర్చోపెట్టి మాట్లాడినారు. కేబినెట్ ఛాన్స్ వచ్చింది. 5 1/2 కు వాకింగుకి వెళ్లి ఇంటికి వచ్చి నన్ను లేపి సుమిత్రా నీకు ఇప్పుడు ఇది మంచి ఛాన్సు వచ్చింది. బ్రహ్మానంద రెడ్డిగారిని ఒప్పించినాను నీకు స్థానం వచ్చింది నీవు రేపు స్టేటుమెంటు ఇవ్వాలి అన్నారు. జె. వి. గారు నిజంగా నామేలు మీరు కోరాలని అనుకుంటే ఆశ చూపెట్ట వద్దు నేను కావాలి అంటే ఎన్నోసార్లు మినిష్టర్ అయ్యేదానిని. నాకు ఆ ప్రయత్నం అవసరంలేదు. నాకు ఇంతవరదాకా మీరు గాని బ్రహ్మానందరెడ్డిగారు గాని సంజీవయ్య గారు గాని సంజీవరెడ్డిగారు గాని ఎన్నడూ ఏ యొక్క మామూలు మీటింగులో కూడా నాకు ఛాన్స్ ఇవ్వలేదే. చైర్మన్‌గాగూడా నన్ను తీసుకోలేదే, నిన్న మొన్న వచ్చిన సదాలక్ష్మిని డిప్యూటీ స్పీకర్‌గా తీసుకున్నారు. నాకు ఎన్నడూ లేని ఛాన్స్ ఈ వేళ అడుగుతున్నారా ? నాకు అటువంటి మినిస్టర్ అవసరం లేదు అని నేను రెండు కాళ్లూ పట్టుకున్నాను నా పరువు మర్యాదలు దక్కనీయండి జె వి. గారు అన్నాను. జె. వి గారు ఇప్పుడు ఆశ పెట్టవద్దు. మినిష్ట్రి నాకు అవసరంలేదు. నేను బీద దానిని బీదగానే ఉండనీయండి, అన్నాను. నా చేతులు తలకు పెట్టుకొని ఏడ్చి సుమిత్రా నీవు ఇంతగట్టిదానవని నాకు తెలుసు అయినా కూడా ప్రయత్నం చేస్తున్నాను. సరేలే అమ్మా నీపరువుకు నేను ఏమీ అడ్డురాను అని అన్నారు. 47, 57లో వారి శ్రీమతిగారు మన కాంగ్రెస్ మెంబరుగా ఉండేవారు. సంగం లక్ష్మీబాయి నేను కలిసి పని చేశాము. అప్పటికి జె. వి. గారు ఇంకా కాంగ్రెస్ మెంబరు కూడా కాదు. తరువాత జె వి. గారు కాంగ్రెస్‌లోకి వచ్చారు. వారి ప్రేమ, వారి అభిమానం వారి వినయతా వీటిని బట్టి చాల తొందరగా పైకి వచ్చారు. అధ్యక్షులు అయ్యారు. మినిష్టర్ అయ్యారు. డిప్యూటీ చీఫ్ మినిష్టర్ అయ్యారు. ఈ నాడు మనలో లేకుండా పోయారు. పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదు. వారు ఎన్నడూ ఎవరినీ ఒక్క మాట అన్న పాపాన పోలేదు. అన్ని రోజులు అధికారంలో ఉండి అన్ని సార్లు మినిష్టరుగా ఉండి బోర్డు చైర్మన్‌గా ఉండి కూడా తమకు వ్యతిరేకులని తెలిసిన వారినికూడా ఎంతో అభిమానంగా కూర్చో పెట్టేవారు. ధనం ఎప్పటికీ శాశ్వతంకాదు. మానవుకు ఎప్పటికీ శాశ్వతంకాదు. వారు ఇంకా కొన్ని రోజులు ఉండేది ఉన్నది కాని భగవంతుని రాత అంతే ఉన్నది ఆయనకు బాగా దగ్గర మెలిగిన వాళ్ళకు కొంచెం దుఃఖం కలుగుతుంది. ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలిగించు గాక. దుఃఖం ఎరుగని ఆ తల్లికి దుఃఖము వచ్చింది. భగవంతుడు ఆమెకు దీనిని భరించగల ధైర్య సాహసములు కలిగించుగాక.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (ఖమ్మం) :—అధ్యక్షా, కీర్తిశేషులు నరసింగరావుని గురించి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వాస్తవంగా నరసింగరావు గారితో నాకు చాల చిన్నతనము నుంచి కూడా పరిచయం ఏర్పడింది. ఖమ్మం తాలూకా వరంగల్లు జిల్లాలో ఉన్నటువంటి ప్రాంతం అనేది మన అందరకు తెలుసు. వరంగల్లుజిల్లా రాజకీయాలను నిర్ణయించేది ఖమ్మం, మధిర తాలూకాలే అనేది అందరికీ తెలుసు. ఒక మాటలో చెప్పాలంటే తెలంగాణా ఉద్యమానికి

తలమానికంగా ఉన్న ప్రాంతాలు కూడా ఆ రెండు ప్రాంతాలే. ఆంధ్ర మహాసభ, రైతు పోరాటం నాడు నైజాంనవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొటమొదటి సారిగా ప్రజలు ఏకోన్ముఖులై కదన రంగంలోనికి వచ్చినప్పుడు ఈత చెట్లు తాడిచెట్లు నరికేసే కార్యక్రమం ఒకటి వచ్చింది. వాస్తవంగా అది తెలంగాణాలో జగత్ప్రసిద్ధి చెందిన ప్రాథమిక ఘట్టం. అయితే ఆ కేసులలో ముఖ్యంగా ఖమ్మం మధిర తాలూకాలలో అనేక గ్రామాలలో ఈత చెట్లు తాటి చెట్లు కొట్టారు. ప్రభుత్వ హయములో ప్రభుత్వానికి చెందిన తుమ్మలు అవీ నరికేసి ఎవరివారే తీసుకొనిపోవడం ప్రభుత్వానికి అక్కడ ఒక పని కల్పించడం ఆ నాటి కార్యక్రమంగా ఇచ్చిన రాజకీయ పిలుపు అది. అందులో వేలాది మందిని కేసుల్లో ఇరికించారు. పోలీసు నిర్బంధ విధానం కొనసాగుతున్న రోజులలో సెషన్స్ జడ్జి కేసులు వేసిన తరువాత పీటీ డిఫెన్సు కేసులు పర్సా రంగారావు గారు చూసేవారు. వారి ద్వారా హైదరాబాదు వస్తే రామకృష్ణరావు గారి దగ్గర కొన్ని కె.వి. రంగారెడ్డిగారి దగ్గర కొన్ని అదే రకంగా జె.వి. దగ్గర గాని కేసులు ఇచ్చేవారు. అవి డబ్బులులేని రోజులు. రైతాంగం రంగంలో నిలుచోవలసిన రోజులు. మేము పతన్‌దార్లుగా ఉన్నటువంటి కుటుంబాలనుంచి వచ్చినటువంటి వాళ్లందరమైనా ఈ పోరాటాన్ని బలపరుస్తూ ఉంటే ప్రభుత్వం గ్రామప్రజలు చేస్తున్న ఈ పోరాటాలకు మా పైన నిఘాలు పెట్టింది. అప్పుడప్పుడే మేము స్కూలు వదిలి పెట్టినటువంటి రోజులు ఈ కేసులను తీసుకొని వారి దగ్గరకు వచ్చినప్పుడు వారు చెప్పేవారు. ప్రజా పోరాటాలకు సంబంధించిన కేసులకు ఫీజులు మాఫీ అని. ఇది ఇట్లా కన్వెన్షన్‌గానే చేస్తున్నామని ఎంతో ఆప్యాయతగా కేసులు చేసేవారు. తెలంగాణా పోరాటానికి నాందీ వాచకం పలికిన వర్తక సంఘాలకు రామకృష్ణరావుగారు ప్లీడరుగా వచ్చినటువంటి రోజులు. ఒక రెండు మూడు రోజులకొరకు వారు వీరితో రావడం బాలదరిలో సెషన్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసినప్పుడు వారురావడం ఖమ్మంలో వారికి మేము చేదోడువాదోడుగా కలవడం జరిగింది ఇట్లా వారి పరిచయము నాకు లభించింది. నేను లెజిస్లేటరుగా వచ్చిన తరువాత గూడా ఆంధ్రజాతి సమైక్యతా పోరాటంలో తెలంగాణాలో ఉన్నటువంటి శాసనసభలో 75 వంతుల మంది తెలంగాణా యోగం వైపు కట్టుకుపోతే పావలావంతు సమైక్యతావాదం కోసం తాను విశ్వసించిన సిద్ధాంతంకోసం, నేను ఏమైనా ఫరవాలేదు అని దిట్టంగా నిలవబడ్డారు. ఎందుకంటే వారు జంటిల్‌మెన్స్ ఎగ్రిమెంటులో పూర్తిగా ఉన్నవారు. తమ హయాములోనే ఈ శిశువుయొక్క సమాధి జరగడానికి వీలులేదు అనే శపథం పూనినవారు కాబట్టి మాతో కలిసినప్పుడు మనమే చేసి మనమే దానిని పాడుచేయడం మంచిదికాదు. అని వారు అనేవారు. వారు సిద్ధాంతపరంగా ఒక ఆశయానికి కట్టుబడి ఓపికతో భరించారు. ఆ సమయంలో ఉపముఖ్యమంత్రిగా ఆంధ్రదేశ ప్రజలు ఆ నాడు ఇక్కడ అనేక విమర్శలకు గురి అవుతున్నా గూడా అలాంటివాళ్లు కొంతమంది నిలబడబట్టే ఈ నాడు ఆంధ్రదేశం ప్రశాంత వాతావరణంలో మనం అంతా ఉన్నాం. ఇటు వాదించిన వారు ఈ వేళ అటు పోయినారు మంత్రులు అయ్యారు. ఆ నాడు జె.వి.ని నిందించిన వారు నేరాలు ఆపాదించినవారు, వారిని గాయపరచినవారు కూడా ఈ వేళ వారి స్థానాన్ని అలంకరించి ఉన్నారు. ఇది అంతా మనం చూస్తున్న ఒక దృశ్యం. వారు చాలా నిరాడంబరులుగా ఉండేవారు. వారు వేసుకునే డ్రెస్ కూడా హైదరాబాదు సంస్కృతికి

నిదర్శనంగా ఉండేది. అన్నివర్గాల ప్రజలను తనవైపు ఆకర్షించుకొనే శక్తివంచన లేకుండా కృషి సల్పుతూ ఉండేవారు. ఈ తెలంగాణాలో నిర్వహించిన పాత్ర ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత వారు నిర్వహించిన పాత్ర చరిత్రలో నిలిచి ఉంటుంది. వారి ఆత్మకు నేను జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు (నూజివీడు) :— నేను 1956 లో కర్నూలు వచ్చినప్పుడు ఏరావ్ ఎలక్షన్ సమయంలో వారిని కలిశాను. తెలంగాణా సెపరేటు స్టేట్‌గా ఉండాలి విశాలాంధ్ర ఉండకూడదు అనే వాదాన్ని ఆయన ఎదుర్కొని వారి మిత్రులు చాలమందితో కలిసి విశాలాంధ్ర అంటే ఆంధ్రప్రదేశ్ స్థాపించడానికి చాల ప్రాముఖ్యమైన సేవ చేసినవారిలో ఇతర ముఖ్యులలో వీరు ఒకరు. తెలంగాణా గురించి తుఫాను వచ్చినప్పుడు కూడా ఆయన ఎదురుగా నిలబడి ఆనాడు నమ్మినవాదాన్ని పట్టుపట్టి సాధించి సమగ్రతను గూడా కాపాడారు. నా విషయంలో చాల ప్రేమగా ఉండేవారు. ఆయన మినిష్టర్‌గా ఉండి గూడా 5, 6 ఇర్రిగేషన్ ప్రాజెక్టులు మాకు ఇచ్చారు. మా కాన్‌స్టిట్యూయన్సీలో 10, 12 విలేజస్‌కు ఎలక్ట్రిసిటీ ఇచ్చి చాల సహాయం చేశారు. అన్నిటికంటే ముఖ్యంగా నాకు ఆయన చాల అమాయకుడుగా కనబడేవారు. వీరు ఏది చెబితే అది నమ్మి రాజకీయంలో మనస్ఫూర్తిగా రాజకీయాల్లో చెప్పినట్లు చాల అమాయకంగా ఉండేవారు. వారు చేసిన సేవని కొనియాడుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతిని కలగ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి (మలక్‌పేట) :— అధ్యక్షా, జాతస్య మరణం ధృవం అన్నారు పెద్దలు. పుట్టిన తర్వాత చనిపోవడం తప్పదు అనేది అందరికి తెలిసిన సంగతే. కొందరు జీవించి మృతిచెందిన వారితో సమానులు కొందరు మృతించినకూడ చిరంజీవులు అనేదానిలో ఏమీ సందేహంలేదు. జె వి నరసింగరావుగారు అటువంటి చరిత్రకు సంబంధించినవారు అని చెప్పటానికి ఎంతో గర్విస్తున్నాను. తెలంగాణా చరిత్రలో. రాజకీయచరిత్రలో వారు ఒక ఘట్టము అని చెప్పక తప్పదు. వారు చాల నిర్మల హృదయులు చాలా అమాయకులు. అందరికీ చాలా ఆప్తులు. రాజకీయ గ్రూపులు చాలా ఉన్నా. వారు మావారా, మావారుకారా అనే ప్రవర్తన వారిలో ఎన్నడూ కనబడలేదు. వారు ఎలక్ట్రిసిటీబోర్డు చైర్‌మన్‌గా ఉన్నప్పుడు మా కాన్‌స్టిట్యూయన్సీలో ఐదారు గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇప్పించినారని మనవిచేస్తున్నాను. ఏ తెలంగాణా చరిత్రకైనా — మాడపాటి వారు, పడ్లకొండవారు, సూరవరపు ప్రతాపరెడ్డిగారు చెందినారో ఆ చరిత్రకు చెందిన వారు శ్రీ జె. వి. నరసింగరావుగారు, వారిని భగవంతుడు తమలో లీనం చేసుకోవాలని ప్రార్థిస్తూ వారి సతీమణికి, వారి కుటుంబానికి మన సానుభూతి తెలియజేసే యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ జె. నరసింగరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, జె వి. నరసింగరావుగారు జె వి అనేపేరుతో చాలా ఫేమస్ అయినారు. వారు తలచుకుంటే ఎప్పుడో సుప్రీమ్ కోర్టు చీఫ్‌జస్టిస్ అయ్యేవారు, అటువంటి అవకాశాలు వారికి ఉండినవి. అయినప్పటికీ వారికి ప్రజాసేవతో ప్రగాఢ విశ్వాసం ఉండి యీ విధంగా ముందుకువచ్చారు. కొంతకా

...క్క్రమ దాస్రాజీగారు చెప్పినట్లు వారితో ... గొప్ప స్నేహం ఉంది. వారి ... ఓపిక అని నమ్మలేకపోయినా ... పెట్టి ... చాలా విషయాన్ని మరచిపోయేవారు. ... ఆ లక్షణం అని విచక్షణ లేకుండా అందరిని ప్రేమించేవారు వారిలో ఒక ... లేకుండా ఉండేను. నాతో ఉన్నటువంటి ... వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తూ ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ ఎస్. వి. జగన్నాథం (హుజూరాబాద్) : — అధ్యక్షమహాశయా, శ్రీ జోగన్నపల్లి వెంకట నరసింగరావుగారితో నాకు 1952 నుంచి పరిచయముంది. అప్పుడు వారు ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేసినారు. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి నేను కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసినాను. అప్పుడు జె.వి. నరసింహారావుగారు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేసినారు. అప్పుడు ఆయన ఒక సోషలిస్టు అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. జె. వి. ఓడిపోయారు. నేను కొంచెం కష్టంగా ... అప్పుడు జె. వి. ఓడిపోడు, ... ఓడిపోయాడు ... ఎస్. వి. కూడ పోయాడని ఆయనతో చెప్పాను. అయన ... పరం ... కాలేజ్ ... ఒక గుడిసె హోటల్లో నాకు టిఫిను ఇప్పించినారు. ఆయన చాలా నిరాడంబరజీవి. నరసారెడ్డిగారు చెప్పినట్లు నిగర్వివారు. ద్వారకా అనే గ్రామంలో ఆయనకు పెద్ద భూవసతి ఉన్నా, పెద్ద జమీందారు అని ప్రచారం జరిగినా జమీందారుకు ఇంతటి నిగర్విత్వం ఇంత నిరాడంబరత్వం ఇంత స్నేహశీలత ఉంటుందని నేను అనుకోలేదు. హైదరాబాద్ కాంగ్రెస్ ఆఫీసులో నేను పనిచేస్తున్న సంవత్సరాలలో ఎక్కడ మునిసిపాలిటీస్ తగాదా వచ్చింది. అక్కడ ఒక ట్రిబ్యునల్ వేసినారు అప్పుడు—54 లో ఆయన కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆయన నన్ను పిలిచి ఈ విధంగా చేయాలని చెప్పితే—నా అభిప్రాయాలకు కొన్ని వ్యతిరేకంగా చేయమని ప్రతిపాదించాను. కాని ఆయన నాపైన ఏ విరోధభావాన్ని మనసులో పెట్టుకోలేదు. నిజంగా వారు చాలా అమాయకులు. రాజకీయాలలోకూడ అంత కల్లాకపటంలేనివారు ఉంటారా — అని విస్మయం కలిగించింది నాకు. జగన్నాథం—నీవు నాతో ఉంటావా అని అనేవారు. మొన్న తెలంగాణా ఉద్యమంలో — ఆయన దృఢసంకల్పంతో నిలబడి ప్రజలతో నూతన చైతన్యాన్ని, ఉత్తేజాన్ని కల్పించి యీ దేశానికి సేవ చేసినారు ఆయన తెలంగాణాలో ఒక మహానాయకుడు. ప్రముఖ శ్రేణికి చెందినవారు, నిగర్వి స్నేహశీలి. అటువంటివారు యీ విషాదకరమైన మరణానికి గురైనందుకు విచారిస్తున్నాను వారి మరణవార్త విని నేను విస్మయం చెందలేదు. ఏ క్షణాన వారి మరణవార్త వస్తుందోనని అనుకొంటున్నాము మొన్న సభలో ముత్యాలరాజాగారి మరణానికి సంతాప తీర్మానంపై సభ్యులు మాట్లాడుతున్నప్పుడు—నేను అప్పుడే సభలోకి వచ్చినప్పుడు అది జె. వి. గారి సంతాప తీర్మానమని అనుకొన్నాను డాక్టర్స్ అందరూ ఆశ విడిచారు. మిత్రులందరు జె. వి ఇక మనకులేడు, అనేమాట చెబుతూ వచ్చారు. సరోజిని పుల్లారెడ్డిగారు చెప్పినట్లు జాతస్యమరణం ధృవం అన్నది ఉన్నది. కాని మరణం — అనాయాసేన మరణం—వినా దైన్యేన జీవనం—దేహాంతే తవసాయుజ్యం దేహిమే పార్వతీపతియే—అని

అనుకోవలసివస్తుంది. వారు అనేకమంది కార్యకర్తలను పైకి తీసుకువచ్చారు. వల్లూరు రామారావును టి. ఎన్. సదాలక్ష్మి మొదలైన హరిజన కార్యకర్తలను పైకి తీసుకువచ్చారు సదాలక్ష్మిగారిని మంత్రిణిచేసి ఆ ఖ్యాతియశస్సు దక్కించుకొన్నారు. వారి మరణం హరిజనులకు తీరనిలోటు అనుకొంటున్నాను. వారి మరణానికి నా సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

శ్రీ కె. వి. కేశవులు (సిరిపూర్) :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ సంతాపతీర్మానాన్ని నేను చాలా బాధతో దుఃఖముతో బలపరుస్తున్నాను. జె. వి. కీర్తిశేషులైనారు ప్రతివారు కీర్తిశేషులు అవుతారు. కానివారు జీవితంలో అపారమైన కీర్తి గడించినారు. వారు ఒక కుగ్రామంలో జన్మించి రాజకీయాలలో ఒక మహోతాంగా వెలిగిన నాయకులు. వారిలేని కొరత ఒక్క ఆంధ్రదేశానికేకాదు మొత్తం భారత దేశానికే ఏర్పడింది. ప్రత్యేకించి తెలంగాణాకు మా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాకు వారి మరణంవల్ల తీరనినష్టం కలిగింది నాకు నరసింగరావుగారితో 25 సంవత్సరాల పరిచయముంది. వారి గ్రామానికి మా గ్రామానికి మధ్య మూడుమైళ్ళ దూరముంది. మధ్యలో గోదావరి అడ్డము. వారి తల్లిదండ్రులు మా తల్లిదండ్రులు ఆప్తమిత్రులు. అయితే దురదృష్టవశాత్తు వారు నేను రాజకీయాల్లో ఎప్పుడూ ఏకీభవించ లేదు. 52 వ సంవత్సరంలో మొట్టమొదట అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు లక్సెట్టి పేట నియోజకవర్గమునుంచి మేము ఇద్దరం కాంగ్రెస్‌పక్షాన నామినేషన్స్ వేయాలని అనుకొన్నాము. అయితే అప్పుడు నాకు అసెంబ్లీసీటు, వారికి పార్లమెంట్‌సీటు లభించటం ఒకరినొకరు పోటీపడటంవల్ల ఇద్దరం వోడిపోవటం జరిగింది. కాని అప్పటినుంచి ఇప్పటివరకు—72 వరకు—మా యొక్క దూరం పెరగలేదుగాని, మేముమాత్రం దగ్గరకు రాలేకపోయాము. అయినా మా ఇద్దరిమధ్య అన్నదమ్ములకు ఉండే బాంధవ్యంతప్పమరో విధమైన బాంధవ్యం లేదు రాజకీయాలలో విరోధులముగా ఉన్నప్పటికి వ్యక్తిగతంగా, సోషల్‌గా సంసారపక్షంగా సోదరులుగానే మేము మెలగుతూ వచ్చినాము. అటువంటి నరసింగరావుగారు పెద్ద పెద్ద పదవులను అలంకరించి ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలంగా చేసినందుకు ముఖ్యంగా ఆదిలాబాదు జిల్లావారు జోహారులు అర్పించ వలసిన అవసరం యున్నది. ఎలక్ట్రిసిటీబోర్డు చైర్మనుగా వారు ఎంతో సేవచేసినారు మా జిల్లాకు. డిప్యూటీ చీఫ్ మినిష్టరుగా తెలంగాణానుంచి రెండవ వ్యక్తిగా వారు ఆ పదవిని అలంకరించడం ఆదిలాబాదు జిల్లావాసులమైన మాకు ఎంతో గర్వకారణంగా ఉన్నదని చెప్పక తప్పదు. వారి గుణగణాల గురించి మిత్రులు చాలామంది చెప్పినారు. వారు చాలా అమాయకులుగా, ఎవరు ఏది చెప్తితే వారిని నమ్మేవారుగా ఉన్నప్పటికి గ్రూప్ రాజకీయాలు వచ్చేటప్పటికి తప్పనిసరిగా ఖచ్చితంగా నిటారుగా ఉండే రాజకీయ వాదిగా వారు వ్యవహరించేవారు. రాజకీయరంగంలో యిది తప్పనిసరి అని వారు అప్పుడప్పుడు చెపుతూ వుండేవారు. రాజకీయరంగంలో మొదటి నంబరు మనిషిగా ఉండటం అనేది నాకు యిష్టం లేదు. దానివల్ల చాలా ప్రమాదాలు ఉన్నాయి. రెండవ నంబరుగా ఉండి ఒక ఖచ్చితమైన నాయకుడిని మనం అనుసరించినట్లయితే మనకు

ఏవిధమైన లోపం ఉండదు ఆ మార్గాన్ని అనుసరించి నేను వ్యవహారం చేస్తూ యున్నాను అని ఒకటి రెండు సార్లు ఉపన్యాసంగా చెప్పుతూ వచ్చారు. అటువంటి మహావ్యక్తి తెలంగాణ చరిత్రలో ఒక ప్రముఖమైన పాత్ర వహించి, ప్రత్యేకంగా [illegible] అని వ్రాసుకోదగిన చరిత్రను సృష్టించిన వ్యక్తి, రాష్ట్రాన మనలో నుంచి వెళ్ళిపోవడం మనకు చాలా దురదృష్టకరమైన విషయం. వారి మరణానికి నేను తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri S. Jaipal Reddy (Kalvakurthi), — Sir, I would like to associate myself with the condolence motion tabled by the Leader of the House. The premature demise of Sri J. V. Narsinga Rao is almost surprising because he enjoyed perfect health. In his death, we have lost a great patriot, a great administrator and, above all, a very fine gentleman. The most remarkable thing about him was that he could remain so guileless in politics. As I used to say, he used to carry his heart on his sleeves. If anybody ever confronted him he could easily read what all he felt. As Mr. Kesavulu has rightly pointed out, politics he always took a stead-fast stand. In this connection, I am reminded of the lines of Dante. It was Dante who said that the hottest places in hell are reserved for those who maintain strict neutrality in the hour of a moral crisis. In the history of Andhra Pradesh, or in the history of the erstwhile Hyderabad State, there was not an occasion when Sri J. V. Narsinga Rao did not take a categorical stand on any problem and fight it out. During the recent Telangana agitation we all know how he stood rocklike for the integrated State and I must say on this occasion that he made a mighty contribution for the preservation of the integration of the State. With these few words I convey my sympathies to the members of the bereaved family.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— అధ్యక్షా, సౌరాదరబాదు, విగర్వి, స్నేహశీలి అయిన మిత్రుడు శ్రీ జె. వి. నరసింగరావుగారు చనిపోవడం ఈ రాష్ట్రానికి చాల తీరని లోటు. నరసింగరావుగారిని ఎరిగివున్నవారందరు వారిలో వున్నటువంటి స్నేహశీలత, ఎంత రెచ్చగొడదామని ప్రయత్నం చేసినప్పటికి ఉద్రేకపడనటువంటి గుణాలు అందరు గ్రహించిన విషయాలే. అనేకసార్లు వ్యక్తిగతంగా అనేక దూషణలు చేయడం జరిగినప్పుడుకూడ ఎప్పుడూ ఆయన రెచ్చిపోవడంగాని ఎవరిపై ద్వేషం పూనడంగాని, క్రోధం పూనడంగాని ఎవరుకూడ ఎరిగిఉన్న విషయం కాదు. ఆయన అందరితో బాగా వుండేవారు. ఎవరికి ఏమి సహాయం చేయవలసివచ్చినప్పటికి తప్పనిసరిగా ముందుకువచ్చి చేసే వ్యక్తి. ఆయన ఈ సమైక్యతకోసం చేసిన త్యాగం ఆయన పడిన శ్రమ అందరికి తెలిసిన విషయమే. మొట్టమొదట జంటిల్ మెన్ అగ్రిమెంటులో సంతకం పెట్టిన వ్యక్తి. దేశ సమైక్యత నిలబడడానికి మొన్న జరిగిన అలజడిలో దీక్షతో నిలబడి ఏ విధమైన ఒత్తిడికి లోనుకాకుండా తాను ఎంతో కష్టానికి గురై దీనికొరకు కృషిచేసిన వ్యక్తి. ఆయన మరణం మన రాష్ట్రానికి, ప్రత్యేకించి తెలంగాణా ప్రజలకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి హృద్వారా సానుభూతి తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

श्री गडडेन्ना (मधोल) —अध्यक्षजी। मुख्यमंत्री जी ने जो रेजोल्युशन रखा है मै उस की बहुत दुःख के साथ ताईद करता हू। श्री जे. वी. नरसिंगराव का देहान्त हमारे लिए बहुत बडा नुकसान है हमारे लिए ही नही राष्ट्र के लिए भारत के लिए और खास तौर पर जिला आदिलाबाद के लिए बहुत बडा नुकसान है। उन के स्वभाव से आन्ध्र प्रदेश की प्रजा और खास तौर पर उन के साथ रहने वाले अच्छी तरह जानकारी रखते है वह निष्कपट निगर्वी व्यक्ति थे। वह यह नही समझते थे कि वह इतने बडे आदमी है मंत्री है उन मे गर्व नही था। भोले भाले थे। शायद ही हम को ऐसा आदमी नसीब होगा। उन की महानता यह थी कि अगर कोई उन का नुकसान भी पहुचाता चाहे उनकी राजनीतिक जिन्दगी मे हो या किसी और क्षेत्र मे अगर वह उन के पास जाकर कह देता कि माफ करना तो वह उस को अपनी छाती से लगालेते थे। दिल मे किसी से दुर्भावना नही रखते थे। ऐसे व्यक्ति का हमारे पास से चला जाना बहुत बडा नुकसान है। दवाखाने मे ८-१० दिन पहले ही उन के बचने की उम्मीद नही दिखाई दे रही थी। लेकिन यह डाक्टरो की कोशिश थी। हमारे आदरणीय मुख्यमंत्री साहब ने भी अच्छे ढग से अपनी दोस्ती का हक अदा किया। वह जो कहते थे कि अगर अच्छे से अच्छे डाक्टर को बुलाने से फाएदा होसकता है तो मै उन के लिए तैयार हू इस को पूरा करके दोसती का हक किस तरह अदा करना चाहिए इस का सबूत हमारे सामने पेश किया मै उन को धन्यवाद देता हू। मै और जिला मंत्री रेड्डी साहब जब उन को देखने के लिए गए थे तो हम उसी समय नाउम्मीद हो गए थे कि यह एक दो दिन के मेहमान है। उनका जीवन आदर्श जीवन था। मै अपनी ओर से और अपने जिले के हर एक व्यक्ति की ओर से उन की मौत पर दुःख प्रगट करता हू और ईश्वर से प्रार्थना करता हू कि वह उनके खानदान के हर एक व्यक्ति को इस दुःख के सहने का साहस दे और उनकी आत्मा को शांति दे। इस प्रार्थना के साथ मै समाप्त करता हू।

శ్రీ జి. కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని నేను బలపరుస్తూ, యీ సందర్భంలో నేను వ్రాసిన ఒక విషాద గేయాన్ని గానం చేస్తున్నాను.

(1)

జోహారులు నీకివె
శ్రీ జె. వి. నరసింగరావు
ఎంత దుర్వార్త ధరను
వింటినయ్య నేడు నేను.
మింట మెరయు తారలన్ని
మంటివైన రాలినట్లు
భూకంపము వచ్చినట్లు
భూమి బ్రద్దలైనయట్లు
మోరెత్తే కడలి రాలు
భోరున ఏడ్చినయట్లు
లోకాలోకాలన్నీ
చీకట్లో మునిగినట్లు
నాకేమో మదిలోపల
చీకట్లే క్రమ్మినట్లు
దిక్కు తోచక నాకు
దిగులు చెందుచున్నాను... జోహారులు!!

(2)

[illegible]
[illegible]
[illegible]
[illegible] కనరాని [illegible]
[illegible] నీ మూర్తి
[illegible] నీ [illegible] లో
నా జోహారులు నీకివె
శ్రీ కె. వి. నరసింగరావు
అందుకొను జోహారులు
ఆరామముండి నీవు
జోహారులు జోహారులు
జోహారులు నీకివె
శ్రీ కె వి నరసింగరావు

శ్రీ కె దామోదరరావు (బుగ్గారం). – అధ్యక్షా, శ్రీ జోగిపల్లి వెంకట నరసింగరావుగారు యింతటి అకాలమరణానికి గురి అవుతారని అనుకోలేదు. వారిని నేను నా [illegible], నా కుటుంబంయొక్క లాయరుగా ఎరుగుదును. తెలంగాణా ప్రాంతం నైజాము నవాబు పరిపాలనలో నున్నప్పుడు. ఇక్కడి వారు రజాకార్ల దౌర్జన్యాలకు గురి అవుతున్నప్పుడు వారు ఇక్కడ ఒక లీడింగ్ లాయరుగా పనిచేస్తూ వుండేవారు అప్పటి పరిస్థితులను, దేశ పరిస్థితులను గుర్తించి, వారి యొక్క సేవను మారుమూలలకు అందించారు. వారు ఎలాంటి కేసులయినా ఫీజు లేకుండా హైకోర్టులో నిర్వహించేవారు. అది వారి రాజకీయ జీవితానికి నాంది. కాని. రాజకీయ రంగంలో ఎలాంటి ఎత్తుగడలు తెలియని రాజకీయవాది ఆయన. అదిలాబాద్ జిల్లాలో కడం ప్రాజెక్టు, అలాగే పోచంపాడు ప్రాజెక్టు వెనుక వారి శ్రమ వున్నదని మనవిచేస్తున్నాను వారు ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మనుగా వుండి మారుమూల పల్లెలలో వారు వెలిగించిన దీపాలను చూస్తూవుంటే. వారు ఎప్పుడూ జ్ఞాపకం వస్తూ వుంటారు. వారు యీ విషయంలో అనన్యమైన సేవచేశారని మనవిచేస్తున్నాను. అలాగే ఆంధ్రవిద్యాలయ హైస్కూలు. ఆంధ్రవిద్యాలయ కాలేజి వీటిలో కూడ వారు ఎనలేని సేవ చేశారు అవి వారి సేవకు చిహ్నాలుగా శాశ్వతంగా నిలిచివుంటాయి. వారులేని లోటు తీర్చడం ఎలా సాధ్యమో నేను వూహించలేను. వారి మరణానికి సంతాపాన్ని తెలుపుతూ, వారి ఆత్మకుశాంతి కలగాలని కోరుతూ. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేయవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తున్నాను. వారు చెప్పినట్లుగా నరసింగరావుగారు ఒక నిరాడంబర జీవి. వెంకటగిరికి వారికి మేము మిత్రులమయినా, వారు బంధువులమనే చెప్పుకునేవారు. మేము ఏ పని పెట్టినా, పోయినప్పుడు వెంటనే చేసేవారు. మేము వెళ్ళి లోపలకు చీటీ ఎప్పుడయినా పంపిస్తే, గంటల తరబడి అక్కడ వుండవలసిందే. చివరన పిలిస్తే కాసేపు ఎక్కువ కూర్చోవచ్చు, ఎక్కువ సేపు మాట్లాడుకోవచ్చుననే ఉద్దేశంతో వారు మమ్మల్ని చివరన పిలిచేవారు. మాకు అప్పుడు అర్థమయ్యేది కాదు. మేము ఎప్పుడు చీటీ పంపించినా వెంటనే పిలవరేమో అనుకునేవారం. వారు మా తాలూకాకు ఎంతో సహాయం చేశారు. వారు విద్యుచ్ఛక్తి బోర్డుకు అధ్యక్షులుగా వున్నప్పుడు మా నియోజక వర్గములో పదిపన్నెండు గ్రామాలకు విద్యుచ్ఛక్తి యిచ్చి ఎంతో మేలు చేశారు. వారి మేలు మేము ఎన్నడూ మరచిపోలేము. వారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ, నా తరఫున, మా నియోజక వర్గం తరఫున, మా రాజాగారి తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి మా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును హృదయభారంతో ఏకీభవిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. కీ.శే. నరసింగరావుగారు హాస్పిటల్‌లో అడ్మిట్ అయినారని, స్పృహతప్పి వున్నారనే వార్త మాకు ఎంతో దిగ్భ్రాంతి కలిగించింది. ఎంతో బాధ పడాను. ఎందుకంటే ఇంక మరణం తప్పదు అనే పరిస్థితివలన. వారు పన్నెండు రోజులు మృత్యువుతో పోరాడి రాత్రి కన్నుమూశారనే వార్త తెలిసిన వెంటనే ఆంధ్ర ప్రజానీకం దుఃఖసాగరంలో మునిగిందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు వారి మరణం ఒక్క మన ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికంతటికి తీరని లోటు అని మనవిచేస్తున్నాను వారు రాజకీయరంగములోనైతేనేమి, సాంఘిక రంగములోనైతేనేమి, అన్ని రంగాలలోను ప్రముఖపాత్ర వహించి, ప్రజాసేవచేసి ప్రజల మన్ననలను పొందిన మహానాయకుడు. వారు తరచుగా మా జిల్లాకు వస్తూ వుండేవారు. వారితో నాకు సాన్నిహిత్యం వుండేది తెలంగాణా యాజిటేషన్ సందర్భంలో అనేక సంఘటనలు రావడం, శాసనసభలోనే కొంతమంది మిత్రులు వారిని అవమానకరంగా మాట్లాడడం జరిగింది అన్నింటినీ వారు ఎంతో ఓర్పుతో, సహనంతో ఎదుర్కొనేవారు. నేను చెవులారా వినడం, కళ్లారా చూడడం జరిగింది. అటువంటి నాయకుడు యీనాడు మనమధ్య లేడు అనేది చాల బాధగా వుంది. విచారంగా వుంది. వారి మరణవార్త విని అందరూ చాలా అభిప్రాయాలు వెలిబుచ్చారు. నా సానుభూతినికూడా వారి కుటుంబానికి తెలుపవలసినదిగా కోరుతూ, వారి ఆత్మకు శాంతి కలుగ జేయవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—కీ. శే. నరసింగరావుగారి మృతిపట్ల సభానాయకులు, గౌరవసభ్యులు ఏ భావాలైతే వ్యక్తం చేశారో వాటితో నేను ఏకీభవిస్తూ

ఈ సందర్భంలో వారి కుటుంబానికి నా సానుభూతిని. వారి ఆత్మకు శాంతిని చేకూర్చవలసినదని స్వర్గప్రాప్తి చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

As a mark of respect I request all the members to pay their homage by standing in their seats for two minutes.

The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri J.V. Narsinga Rao, a member of the Andhra Pradesh Legislative Assembly and former Deputy Chief Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motion was adopted nem con all the members standing in silence for two minutes-

(The House stands adjourned to meet again at 8.30 A. M. on Tuesday, the 5th September, 1972.)

The House then adjourned till Half-Past Eight of the clock on Tuesday, the 5th September, 1972.